పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
PEN POWER TELUGU DAILY
ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 సంచిక : 181 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు (ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 7 మార్చి 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :181 PAGES : 12 EDITOR : G. A. RAO (ANAND GANTYADA) PUBLISHED : KAKINADA FRI 7 MARCH 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

దగ్గుబాటిది ఎవరూ చేయని సాహసం

- వెంకయ్యనాయుడులో పవర్, పంచ్‌లు తగ్గలేదు: చంద్రబాబు
- దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ
- విశాఖలో కార్యక్రమం.. హాజరైన చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్: మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రపంచతత్వం, నాయకత్వంపై అధ్యయనం చేసి పుస్తకం రాశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో దగ్గుబాటి రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సీఎంతో పాటు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, శ్రీభరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. "దగ్గుబాటి వెంకటేశ్వరరావు నా తోడల్లుడు. ఎన్టీఆర్ వద్ద ఇద్దరం అన్నీ నేర్చుకున్నాం. ఆయన పుస్తకం రాస్తారని నేనెప్పుడూ అనుకోలేదు. రచయిత కానటువంటి రచయిత వెంకటేశ్వరరావు. ఎవరూ చేయని సాహసాన్ని ఆయన చేశారు. ప్రపంచ చరిత్రలో ఆది నుంచి ఇప్పటి వరకు మొత్తం వివరాలను పుస్తకంలో పొందుపరిచారు. ఎన్ని కష్టాలున్నా సంతోషంగా కనిపిస్తారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనతో అందరం ఆవేదన చెందాం. గీతం వంటి ఉత్తమ విద్యాసంస్థను ఏం చేశారో చూశారు. ఇటీవల ఎన్నికల్లో దగ్గుబాటి పురందేశ్వరి చొరవను అందరం చూశాం. రాష్ట్ర ప్రజలకు మంచి చేసేందుకు అది ఉపయోగపడింది" అని చంద్రబాబు అన్నారు.

సరళమైన భాషలో పుస్తకం.. ముదావహం: వెంకయ్యనాయుడు

తెలుగులో దగ్గుబాటి రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. రాబోయే తరాలకు జ్ఞానం, విజ్ఞానం అందించాలని మన పెద్దలు ఎప్పుడూ చెబుతుంటారని.. ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహమని కొనియాడారు. భారత చరిత్రను కూడా రాయాలని ఈ సందర్భంగా దగ్గుబాటి వెంకటేశ్వరరావును వెంకయ్య కోరారు.

ట్రంప్ పాలన గురించీ రాయాలి: నిర్మలా సీతారామన్

భారత దేశచరిత్రలో విజయాలు సాధించిన ఎందరి గురించో మనం విన్నామని.. అలాంటి గాథలను ఒక చోట చేర్చి వెంకటేశ్వరరావు పుస్తకం రాశారని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మరింత అధ్యయనం చేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలన సహా అన్ని విషయాలు రాయాలని ఆమె కోరారు.

వివరాలు 2లో..

విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదం

- ఏపీకి సహకరిస్తున్నారంటూ కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపిన చంద్రబాబు
- ఏపీకి కేంద్రమంత్రి సహకరిస్తున్నారన్న చంద్రబాబు
- మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదమయ్యాయని వెల్లడి
- సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి చర్చించినట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తున్నందుకు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర మంత్రి ఖట్టర్‌తో సమావేశమయ్యారు. అనంతరం ఆయన సామాజిక మాధ్యమంలో ఈ విషయాన్ని తెలియజేశారు. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదమయ్యాయని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కేంద్ర మంత్రితో చర్చించినట్లు తెలిపారు. ఇది రాష్ట్ర

వివరాలు 2లో..

లారీని ఢీకొని ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా.. నలుగురి మృతి

పెన్ పవర్ డెస్క్: ఏలూరు జిల్లా చోదిమెళ్ల వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో నలుగురు మృతిచెందారు. 15 మందికి గాయాలయ్యాయి. ప్రమాదం ధాటికి బస్సు తీవ్రంగా దెబ్బతింది. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి

వివరాలు 2లో..

జెలెన్ స్కీ స్వస్థలంపై రష్యా క్షిపణి దాడి



వివరాలు 2లో..

- క్రివి రీహ్ లో జన్మించిన జెలెన్ స్కీ
- క్రివి రీహ్ లోని ఓ హెూటల్ పై రష్యా క్షిపణి దాడి
- నలుగురు మృతి... 30 మందికి గాయాలు

గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసింది

- అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి నాదెండ్ల సమాధానం
- గత ఐదేళ్లలో 76,854 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేశారని వెల్లడి
- కూటమి ప్రభుత్వం వచ్చిన ఆర్నెల్లలోనే 60 వేల మెట్రిక్ టన్నులు సీజ్ చేశారని వివరణ

పెన్ పవర్ డెస్క్: శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆహారం, పౌరసంఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో

వివరాలు 2లో..

భారత్‌పై విధిస్తున్న సుంకాల మీద చర్చించేందుకు గోయల్ అమెరికా వెళ్లారు

- అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో గోయల్ చర్చిస్తున్నారన్న నిర్మలా సీతారామన్
- భారత్ ఎగుమతులను దృష్టిలో పెట్టుకొని చర్చలు జరుపుతున్నట్లు వెల్లడి
- మనం వినియోగించుకునే వాటికే పన్నులు చెల్లిస్తామన్న ఆర్థికమంత్రి

పెన్ పవర్ డెస్క్: భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాల అంశం మీద చర్చించేందుకు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో ఆయన చర్చలు జరుపుతున్నారని వెల్లడించారు.

వివరాలు 2లో..

జగన్ ను కలిసిన నందీపుర పీఠాధిపతులు

- కర్ణాటకలోని నందీపురలో శ్రీ అర్ధనారీశ్వరస్వామి విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ
- కార్యక్రమానికి జగన్ ను ఆహ్వానించిన పీఠాధిపతులు
- జగన్ ను కలిసిన నలుగురు పీఠాధిపతులు

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ ను కర్ణాటక విజయనగర జిల్లా నందీపుర పీఠాధిపతులు కలిశారు. తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో వీరు జగన్ ను కలిశారు. ఏప్రిల్ 30న నందీపురలో ప్రపంచంలోనే ఎత్తైన 108 అడుగుల శ్రీ అర్ధనారీశ్వరస్వామి విగ్రహం ఏర్పాటుకు భూమి పూజను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేయాలని కోరుతూ

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై రెండు నివేదికలు ముందే హెచ్చరించాయి

- ఎస్ఎల్‌బీసీ విషయంలో కాంగ్రెస్ వాస్తవాలను దాచిందని విమర్శ
- ప్రాణాలను పణంగా పెట్టి సొరంగం పనులపై నిర్లక్ష్య ధోరణితో ముందుకెళ్లారని ఆగ్రహం
- పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో నివేదికలు వచ్చినట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్: ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగుతుందని రెండు నివేదికలు ముందే హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలను దాచిందని విమర్శించారు. కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టిన ప్రభుత్వం సొరంగం పనులపై నిర్లక్ష్య ధోరణితో ముందుకు పోయిందని అన్నారు. ప్రస్తుతం

వివరాలు 2లో..

విజయమ్మ, షర్మిల షేర్ల బదిలీపై హైదరాబాద్ ట్రైబ్యునల్‌లో జగన్ పిటిషన్

- తమ షేర్లను విజయమ్మ, షర్మిల అక్రమంగా బదిలీ చేసుకున్నారని పిటిషన్
- కనీసం తన సంతకాలు లేకుండా షేర్ల బదిలీ జరిగిందని పేర్కొన్న జగన్
- ప్రతివాదులుగా విజయమ్మ, షర్మిల, సండూర్ పవర్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్

పెన్ పవర్ డెస్క్: తన పేరు మీద, వైఎస్ భారతి పేరు మీద ఉన్న షేర్లను తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిల అక్రమంగా బదిలీ చేసుకున్నారని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హైదరాబాద్‌లోని జాతీయ

వివరాలు 2లో..

ఈ పుస్తకం రాయడానికి చాలా విషయాలు తెలుసుకోవాల్సి వచ్చింది

- ప్రపంచ చరిత్ర పేరిట పుస్తకం రాసిన దగ్గుబాటి వెంకటేశ్వరరావు
- విశాఖలో పుస్తకావిష్కరణ
- హాజరైన కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, చంద్రబాబు, వెంకయ్యనాయుడు

పెన్ పవర్ డెస్క్: మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణ కార్యక్రమం నేడు విశాఖలో ఏర్పాటు చేశారు. ఇక్కడి గీతం వర్సిటీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి

వివరాలు 2లో..

నారా లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'మన మిత్ర'లో 200కి చేరిన సేవలు

- వాట్సాప్ గవర్నెన్స్ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు
- ఇటీవలే మన మిత్ర పేరిట వాట్సాప్ వేదిక ప్రారంభం
- తొలుత 161 రకాల సేవలతో ప్రారంభం
- ఇప్పుడా సేవల సంఖ్య మరింత పెరిగిన వైనం

పెన్ పవర్ డెస్క్: పౌరసేవలను మరింత సులభతరంగా ప్రజలకు అందించేందుకు మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'మన మిత్ర' దూసుకుపోతోంది. 'మన మిత్ర' పేరిట ఏపీ ప్రభుత్వం ప్రారంభించిన వాట్సాప్ గవర్నెన్స్ విజయవంతంగా ప్రజలకు సేవలందిస్తోంది. ఈ ఏడాది జనవరి 30వ తేదీన మంత్రి లోకేశ్ చేతుల మీదుగా దేశంలోనే తొలిసారిగా 161 రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకు ప్రారంభించిన మనమిత్ర...

వివరాలు 2లో..

పోసానిపై తొందరపాటు చర్యలు వద్దన్న ఏపీ హైకోర్టు

- క్వాష్ పిటిషన్ విచారణ సందర్భంగా పోలీసులకు ఆదేశాలు
- తనపై నమోదైన కేసులు కొట్టివేయాలంటూ పోసాని పిటిషన్
- విశాఖ, చిత్తూరు జిల్లాల్లో నమోదైన కేసులపై కీలక వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్: ప్రముఖ నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణమురళికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. తనపై నమోదైన ఐదు కేసులను కొట్టివేయాలంటూ పోసాని దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై గురువారం నాడు కోర్టు విచారణ జరిపింది. చంద్రబాబు, నారా లోకేశ్, పవన్ కల్యాణ్ తో పాటు వారి కుటుంబాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పోసానిపై ఆదోని పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. పోసానిపై విశాఖ, చిత్తూరు జిల్లాల్లో నమోదైన కేసులకు సంబంధించి తొందరపాటు చర్యలు తీసుకోవద్దంటూ పోలీసులను

వివరాలు 2లో..

ఎడిటర్ వ్యూ

రియల్ వార్ గా మారుతున్న ట్రేడ్ వార్

గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదంతో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన డొనాల్డ్ ట్రంప్. ఇప్పుడు దేశాన్ని ఆ దిశగా మార్చేందుకు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఖర్చుల తగ్గింపుపై దృష్టి పెట్టారు. మరోవైపు వివిధ దేశాల నుంచి అమెరికా దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను పెంచుతున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై సుంకాలను 25 శాతం పెంచారు. మార్చి 4వ తేదీ నుంచి సుంకాల పెంపు అమలులోకి వచ్చింది. అయితే దీనిపై స్పందించిన చైనా డబ్ల్యూటీసీలో పిటిషన్ వేస్తామని ప్రకటించింది. కానీ, ఇప్పటి వరకు ఆదిశగా అడుగు వేయలేదు. దీంతో ట్రంప్.. మొదట సుంక 10 శాతం పెంచుతామని తెలిపారు. ఇప్పుడు దానిని రెట్టింపు చేశారు. ఈ నేపథ్యంలో అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం స్పందించింది. ఈమేరకు ఎక్స్‌లో ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా చైనాతో సమానంగా సంప్రదింపులు జరపాలని రాయబార కార్యాలయం నొక్కి చెప్పింది. “ఫెంటానిల్ సమస్యను అమెరికా నిజంగా పరిష్కరించుకోవాలనుకుంటే, ఒకరినొకరు సమానంగా చూసుకోవడం ద్వారా చైనాతో సంప్రదించడమే సరైన పని అని పేర్కొంది. అమెరికా యుద్ధాన్ని కోరుకుంటే, అది సుంకాల యుద్ధం అయినా, వాణిజ్య యుద్ధం అయినా లేదా మరేరకమైన యుద్ధంఅయినా పోరాడటానికి సిద్ధమే’ అని పోస్టులు స్పష్టం చేసింది. చైనా దిగుమతులపై సుంకాల పెంపునకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఫెంటానిల్ సమస్యను తోసిపుచ్చింది. తన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి చైనా తీసుకున్న చర్యలు చట్టబద్ధమైనవి, అవసరమైనవని మంత్రిత్వ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు. అమెరికన్ ప్రజల సద్భావన దృక్పథంతో ఫెంటానిల్ సమస్యను పరిష్కరించడానికి అమెరికాకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా తెలిపింది. కానీ, అమెరికా చైనాపై నిందలు మోపడానికి యత్నిస్తోందని ఆరోపించింది. సుంకాల పెంపుతో చైనాపై ఒత్తిడి, బ్లాక్‌మెయిల్‌చేయడానికి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. వారు తమకు సహాయం చేసినందుకు మమ్మల్ని శిక్షిస్తున్నారు. ఇది అమెరికా సమస్యను పరిష్కరించదని స్పష్టం చేసింది.అమెరికా, చైనా మధ్య మొదలైన ట్రేడ్ వార్.. రియల్ వార్‌కు దారి తీస్తుందా అన్న చర్చ జరుగుతోంది. అమెరికా చర్యలకు దీటుగా చైనా స్పందించడం చూస్తుంటే ఎక్కడా తగ్గేది లేదు అన్నట్లుగా చైనా ఉంది. ఈ నేపథ్యంలో ట్రేడ్ వార్ ఇలాగే కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇది అమెరికా వ్యతిరేక దేశాలను ఏకం చేస్తుందని అభిప్రాయపడుతున్నారుట్రంప్ పరిపాలన చైనా వస్తువులపై అదనంగా 10 శాతం సుంకాన్ని విధించింది, ఇప్పటికే అమలులో ఉన్న 10 శాతానికి జోడించబడింది. ఈ సుంకాలు అమల్లోకి వచ్చాయి. ఇదే అంశంపై కెనడా, మెక్సికో నుంచి దిగుమతులపై కూడా ఇలాంటి సుంకాలు వర్తింపజేయబడ్డాయి. ఈ చర్యలు వాణిజ్య ఉద్రిక్తతలను పెంచాయి, ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి మరియు ఇప్పటికే దీర్ఘకాలిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్న అమెరికన్లకు ఖర్చులను పెంచుతాయి. ఫెంటానిల్, దాని పూర్వగామి రసాయనాల ప్రవాహాన్ని అరికట్టడానికి అగ్ర మూడు యూఎస్ వాణిజ్య భాగస్వాములు తగినంతగా చేయలేదని ట్రంప్ ఆరోపించిన తర్వాత, వార్షిక వాణిజ్యంలో దాదాపు 2.2 ట్రిలియన్లకు అంతరాయం కలిగించే సుంకాలు ప్రవేశపెట్టబడ్డాయి.ఇక తన ఆరువారాల పాలనపై కాంగ్రెస్ ముందు మాట్లాడిన ట్రంప్, ఏప్రిల్ 2న మరిన్ని సుంకాలను అమలు చేస్తామని ప్రకటించారు, వాటిలో ‘పరస్పర సుంకాలు‘ మరియు దీర్ఘకాలిక వాణిజ్య అసమతుల్యతలను పరిష్కరించడానికి ఉద్దేశించిన ఇతర నాన్?టారిఫ్ చర్యలు ఉన్నాయి. ‘ఇతర దేశాలు దశాబ్దాలుగా మనపై సుంకాలను ఉపయోగిస్తున్నాయి, ఇప్పుడు మన వంతు వచ్చింది‘ అని ట్రంప్ అన్నారు, భారతదేశం, దక్షిణ కొరియా, యూరోపియన్ యూనియన్, చైనా, ఇతర దేశాలు అమెరికా వస్తువులపై విధించిన అధిక సుంకాలను ప్రస్తావించారు.అమెరికా సుంకాలపై చైనా ప్రతిస్పందన మరింత జాగ్రత్తగా ఉంది, కానీ దాని స్పందన తక్కువ కాదు. అమెరికా విధించిన 10% సుంకాలను చైనా ‘వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరు‘ అని వ్యాఖ్యానిస్తూ వ్యతిరేకించింది. చైనా ఇంకా పూర్తి స్థాయి ప్రతీకార సుంకాలను ప్రకటించలేదు, కానీ చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ సుంకాలను ప్రపంచ వాణిజ్య సంస్థలో సవాలు చేస్తామని పేర్కొంది, ఇది అంతర్జాతీయ వాణిజ్య నియమాలను ఉల్లంఘిస్తుందని ఆరోపించింది. చైనా అధికారులు ‘తగిన ప్రతిచర్యలు‘ తీసుకుంటామని హెచ్చరించారు, ఇందులో అమెరికా ఉత్పత్తులపై సుంకాలు, ఎగుమతి నియంత్రణలు, లేదా యువాన్ (చైనా కరెన్సీ) విలువను తగ్గించడం వంటివి ఉండవచ్చు. చైనా ఈ విషయంలో ట్రంప్‌తో సంభాషణల ద్వారా ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు, ఎందుకంటే చైనా ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే పెద్ద ఎదురుదెబ్బలను ఎదుర్కొంటోంది.ఈ ప్రతీకార సుంకాలు అమెరికా ఎగుమతులను దెబ్బతీస్తాయి, ముఖ్యంగా రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులపై ప్రభావం పడుతుంది. అమెరికాకు కెనడా అతిపెద్ద చమురు సరఫరాదారు కాబట్టి, ఇది ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది: చైనా ప్రతీకారం ఇంకా పూర్తిగా స్పష్టంగా లేనప్పటికీ, గతంలో ట్రంప్ మొదటి పర్యాయంలో విధించిన సుంకాలకు ప్రతిగా అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు (సోయాబీన్స్ వంటివి) మరియు టెక్ ఉత్పత్తులపై సుంకాలు విధించింది. ఇప్పుడు కూడా ఇలాంటి చర్యలు తీసుకోవచ్చు.అమెరికా: ఈ ప్రతీకార చర్యల వల్ల అమెరికా వినియోగదారులకు ధరలు పెరగవచ్చు, సరఫరా గొలుసులు దెబ్బతినవచ్చు, మరియు ఆర్థిక వద్ధి మందగించవచ్చని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల వాణిజ్య యుద్ధం ముదిరే అవకాశం ఉంది.

గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసింది

- మొదటి పేజీ తరువాయి

76,854 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేస్తే..... కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేసిందని చెప్పారు. అంతేకాకుండా వారిపై క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ ఉపయోగించడం జరిగిందని తెలిపారు. “రాష్ట్రంలో 2019-2024 మధ్య పౌరసరఫరాల దాడులలో 76,854 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ అరెస్ట్ అయిన వారి సంఖ్య 9,664 మంది. ఇందులో 148 మందిని రెండుసార్లు కంటే ఎక్కువ పర్యాయాలు అరెస్ట్ చేశారు. వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు జిల్లా సెషన్స్ కోర్టు ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయి. బియ్యంతో పాటు 512 వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. కాకినాడలో 50 వేల మెట్రిక్ టన్నులు బియ్యం జప్తు చేశారు. ఇందులో
25 వేల 386 మెట్రిక్ టన్నులు పీడీఎస్ బియ్యంగా గుర్తించారు. 13 సంస్థలపై కేసు నమోదైంది. క్షేత్రస్థాయిలో ఇప్పటికీ రేషన్ బియ్యం కోసం ఎదురుచూసే వాళ్లు ఉన్నారు. త్వరలో క్యూఆర్ కోడ్ తో కొత్త రేషన్ కార్డులు అందిస్తాం” అని నాదెండ్ల వివరించారు.

ఈ పుస్తకం రాయడానికి చాలా విషయాలు తెలుసుకోవాల్సి వచ్చింది

- మొదటి పేజీ తరువాయి

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తదితరులు హాజరయ్యారు. ప్రపంచ చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం నేతలు దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు, దగ్గుబాటి వెంకటేశ్వరావు ప్రసంగిస్తూ... ఈ పుస్తక రచనకు ముందు చాలా కృషి జరిగిందని చెప్పారు. తాను సైన్స్ విద్యార్థినని, ఎంబీబీఎస్ చదివానని వెల్లడించారు. తనకు సాంఘిక శాస్త్రం గురించి పెద్దగా తెలియదని అన్నారు. చరిత్ర తెలియకుండా పుస్తకం రాయడం ఎలా అని ఆలోచించానని, దాంతో విస్తారంగా పుస్తకాలు చదవాలని నిర్ణయించుకున్నానని దగ్గుబాటి చెప్పారు. అక్కడ్నించి పుస్తకాలు ఎక్కడ దొరికినా కొనేవాడ్నని, గొప్ప నాయకుల చరిత్రలు కూడా చదవడం మొదలుపెట్టానని వివరించారు. కాగా, ఈ కార్యక్రమ వేదికపై తోడల్లుళ్లు చంద్రబాబు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆత్మీయ ఆలింగనం చేసుకోవడం అందరినీ ఆకర్షించింది. గతంలో ఇద్దరి మధ్య రాజకీయ విభేదాలు రావడం, దగ్గుబాటి టీడీపీకి దూరం కావడం తెలిసిందే. కాలక్రమంలో ఆయన వైసీపీలో చేరి 2019 ఎన్నికల్లో పర్చూరు నుంచి పోటీ చేసి టీడీపీ అభ్యర్థి సాంబశివరావు చేతిలో ఓడిపోయారు. అప్పటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల పుస్తకావిష్కరణ కోసం ఆహ్వానించేందుకు ఆయన చంద్రబాబు నివాసానికి రావడం చర్చనీయాంశం అయింది.

విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదం

- మొదటి పేజీ తరువాయి

ఆర్థిక ప్రగతికి దోహదపడుతుందని ఆయన వెల్లడించారు.
విశాఖ పర్యటన ముగిసిన తర్వాత చంద్రబాబునాయుడు నేరుగా ఢిల్లీకి వెళ్లారు. కేంద్ర మంత్రితో అరగంటపాటు సమావేశమయ్యారు. చంద్రబాబునాయుడు ఈ రోజు రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్నారు.

భారత్‌పై విధిస్తున్న సుంకాల మీద చర్చించేందుకు

గోయల్ అమెరికా వెళ్లారు

- మొదటి పేజీ తరువాయి

భారత్ ఎగుమతులను దృష్టిలో ఉంచుకొని చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్లు, న్యాయవాదులు, వివిధ సంఘాల నుండి సలహాలు, సూచనలను తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేర్పులు చేస్తామని స్పష్టం చేశారు. బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన తర్వాత గడువు ఉంటుందని, పార్లమెంటు తిరిగి ప్రారంభమయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుందని గుర్తుచేశారు. ఆ తర్వాతే ఆమోదస్తామని తెలిపారు. అవసరమైన అభిప్రాయాలు, సూచనలు వస్తే సవరణలు చేసి ఆమోదిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలను నిర్మిస్తోందని తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. మనం ఉపయోగించుకునే వాటికే పన్నులు చెల్లిస్తామని తెలిపారు. కారును కొనుగోలు చేసిన వారే పన్నులు చెల్లిస్తారని, కొనుగోలు చేయని వారు పన్ను చెల్లించరని తెలిపారు. రోడ్డును వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారని తెలిపారు. ఉపయోగించుకునే వాటికి పన్నులు చెల్లిస్తేనే రోడ్లు నిర్మించగలమని అన్నారు.

పోసానిపై తొందరపాటు చర్యలు వద్దన్న ఏపీ హైకోర్టు

- మొదటి పేజీ తరువాయి

ఏపీ హైకోర్టు ఆదేశించింది. ఈమేరకు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అదేవిధంగా పోసానిపై ఆదోని పోలీసుల పీటీ వారెంట్ అమలైనందున పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. పాతపట్నం, అనంతపురం పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో విచారణను కోర్టు మధ్యాహ్నానికి వాయిదా వేసింది.పోసాని కృష్ణ మురళిపై రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో 17కు పైగా కేసులు నమోదయ్యాయి. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించి పోలీసులు పోసానిని ఫిబ్రవరి 26న అరెస్ట్ చేశారు. అనంతరం రైల్వే కొడూరు మేజిస్ట్రేట్ రిమాండ్ విధించడంతో రాజంపేట సబ్ జైలుకు తరలించారు.

నరసరావుపేట పోలీసులు పీటీ వారెంట్ తో పోసానిని రాజంపేట సబ్ జైలు నుంచి అదుపులోకి తీసుకున్నారు. సోమవారం సాయంత్రం నరసరావుపేట కోర్టులో హాజరుపరచగా పోసానికి కోర్టు ఈ నెల 13 వరకు రిమాండ్ విధించింది. ప్రస్తుతం పోసాని కృష్ణమురళి కర్నూలు జిల్లా జైలులో ఉన్నారు.

విజయమ్మ, షర్మిల షేర్ల బదిలీపై హైదరాబాద్ ట్రైబ్యునల్‌లో జగన్ పిటిషన్

- మొదటి పేజీ తరువాయి

కంపెనీ లా ట్రైబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేశారు.కనీసం తన సంతకాలు లేకుండా షేర్ల బదిలీ జరిగిందని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. విజయమ్మ, షర్మిల, సండూర్ పవర్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌ను ప్రతివాదులుగా పేర్కొన్నారు.బదిలీ చేసుకున్న షేర్లపై స్టే విధించాలని గత వారం జగన్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. తాజా పిటిషన్‌తో పాటు మధ్యంతర పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి వాద, ప్రతివాదులు గడువు కోరడంతో తదుపరి విచారణను వచ్చే నెల 3వ తేదీకి వాయిదా పడింది.

నారా లోకేశ్ చొరవతో ఏర్పాటైన ‘మన మిత్ర’లో 200కి చేరిన సేవలు

- మొదటి పేజీ తరువాయి

కేవలం 50 రోజుల్లోనే 200 సేవలు అందించే అద్భుతమైన మైలురాయిని అందుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ గవర్నెన్స్ శక్తికి ఇదో నిదర్శనంగా చెప్పొచ్చు. గత ఏడాది అక్టోబర్ 22న ఢిల్లీలో మంత్రి లోకేశ్ మెటా ప్రతినిధులతో ఏపీ ప్రభుత్వం తరఫున ఒప్పందం చేసుకున్నారు. ఇటీవల టెన్త్, ఇంటర్ విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను సైతం వాట్సాప్ ద్వారా పొందగలిగారు. ప్రజలు వివిధ రకాల పౌరసేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా చేసేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన మిత్ర నెం. 9552300009 కు వాట్సాప్ సందేశం పంపడం ద్వారా ప్రస్తుతం 200 రకాల పౌర సేవలను ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. అందులో విద్య, దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ, రెవెన్యూ, అన్న క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖల సేవలు కూడా ఉన్నాయి. విద్యుత్తు బిల్లులు, పన్నుల చెల్లింపుల వంటి సేవలతో పాటుగా దేవాలయాల్లో దర్శనాలు, వసతి గదుల బుకింగ్, విరాళాల సమర్పణకు ఇది ఉపయోగపడుతోంది. అలాగే పర్యాటక ప్రదేశాల సమాచారం, టికెట్ బుకింగ్ వంటివి ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈజీగా చేసుకోవచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ రికార్డులు, ఆదాయ ధ్రువీకరణ వంటి సర్టిఫికెట్లు కూడా సులభంగా పొందొచ్చు. అధునాతన సాంకేతికత వినియోగం ద్వారా ప్రజలకు పౌరసేవలను ఇంటిముంగిటికే తీసుకెళ్లడం విప్లవాత్మకమైన పరిణామం.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై

రెండు నివేదికలు ముందే హెచ్చరించాయి

- మొదటి పేజీ తరువాయి

పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు వచ్చాయని, కానీ కమీషన్ల కోసం ఈ పనులను ప్రారంభించారని ఆరోపించారు. ఆ నివేదికలలో చెప్పినట్లుగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రస్తుతం ప్రమాదం జరిగిందని వెల్లడించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఎనిమిది కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వేల కోట్ల ప్రభుత్వ ధనం వృథా అయిందని అన్నారు. ఈ ప్రమాదానికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

లారీని ఢీకొని ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా.. నలుగురి మృతి

- మొదటి పేజీ తరువాయి

తరలించారు. ఘటనాస్థలంలో ముగ్గురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ డ్రైవర్ చనిపోయారు.బస్సు హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. క్షతగాత్రులను ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పరామర్శించారు. ఆమె ఆస్పత్రికి వెళ్లి బాధితులకు అందుతున్న చికిత్సపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం: మంత్రి నాదెండ్ల

రోడ్డు ప్రమాదంపై మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, ఎంపీ మహేశ్‌యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని నాదెండ్ల మనోహర్ చెప్పారు.

జగన్ ను కలిసిన నందీపుర పీఠాధిపతులు

- మొదటి పేజీ తరువాయి

జగన్ కు పీఠాధిపతులు ఆహ్వానపత్రికను అందజేశారు. జగన్ ను కలిసిన వారిలో పీఠాధిపతులు మహేశ్వర స్వామీజీ (నందీపుర), పంచాక్షరి శివాచార్య స్వామీజీ (హీరే మఠం, బెన్నిహళ్లి), జడేశ్వర తాత (శక్తిపీఠం, వీరాపుర), కృష్ణపాద స్వామీజీ (భుజంగ నగర్, సండూర్) ఉన్నారు. ఈ సందర్భంగా అక్కడ వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, వైసీపీ ఎమ్మెల్సీ మధుసూదన్, అర్ధనారీశ్వర ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామ చైతన్య, కో ఫౌండర్ వీరేశ్ ఆచార్య కూడా ఉన్నారు.

జెలెన్ స్కీ స్వస్థలంపై రష్యా క్షిపణి దాడి

పెన్ పవర్ డెస్క్: ఓవైపు ఉక్రెయిన్-రష్యా మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ స్వస్థలంపై క్షిపణి దాడి జరిగింది. క్రీవి రీహ్ లో జెలెన్ స్కీ జన్మించారు. క్రీవి రీహ్ లోని ఓ హెూటల్ పై రష్యా క్షిపణితో దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు మృతి చెందారు. మరో 30 మంది గాయపడగా... వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది.
యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఉక్రెయిన్ కు అమెరికా మద్దతుగా ఉంది. అయితే, ట్రంప్ అధ్యక్ష బాధ్యతలను స్వీకరించిన తర్వాత ఆ దేశం పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఉక్రెయిన్ కు మిలిటరీ, ఇంటెలిజెన్స్ సాయాన్ని నిలిపివేశారు. ఈ తరుణంలో జెలెన్స్ స్కీ స్వస్థలంపై క్షిపణి దాడి జరగడం గమనార్హం.

వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్...

బెయిల్ ఇవ్వొద్దన్న పీపీ

కిడ్నాప్ కేసులో రిమాండ్ లో ఉన్న వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ ను విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు ఈరోజు విచారించింది. వంశీకి బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. పోలీస్ కస్టడీలో విచారించిన సమయంలో కీలక సమాచారం తెలిసిందని చెప్పారు. వంశీ ఆదేశాలతోనే సత్యవర్ధన్ ను కలిశామని ఈ కేసులో ఉన్న మరో ఇద్దరు నిందితులు అంగీకరించారని తెలిపారు. వంశీకి బెయిల్ ఇవ్వొద్దని కోరారు. వంశీ నుంచి మరింత సమాచారం రాబట్టాల్సి ఉందని... అందుకే 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని పిటిషన్ వేశామని తెలిపారు. వల్లభనేని వంశీ తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ... సత్యవర్ధన్ కిడ్నాప్ తో వంశీకి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. వంశీపై రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసు పెట్టిందని అన్నారు. వంశీ అనారోగ్యంతో బాధపడుతున్నారని... ఆయనకు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను ఈనెల 10వ తేదీకి వాయిదా వేసింది.

కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయి.

ప్రభుత్వ భూమిని కాపాడిన తహశీల్దార్

కుక్కునూరు,పెన్ పవర్,మార్చి 6 : మండలంలోని వెలేరు గ్రామంలో సర్వే నెంబర్ 179 లో గల రెవెన్యూ భూమి ఆక్రమణకు గురి కావటం పట్ల ఈ నెల మార్చి 2న'రెవెన్యూ భూమిని కపాడతారా?వదిలేస్తారా?అనే కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే.పెన్ పవర్ కథనానికి స్పందించిన రెవెన్యూశాఖ అధికారులు వెంటనే స్పాట్ కు చేరుకుని పరిశీలించిన అనంతరం గురువారం కుక్కునూరు తహశీల్దార్ రమేష్ బాబు తన సిబ్బందితో కలసి బోర్డులు ఏర్పాటు చేశారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

పీఎంజెజెవై భీమాను ప్రజలంతా వినియోగించుకోవాలి... ఎమ్మెల్యే సత్యప్రభ

- ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమ యోజన చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- పలువురు లబ్ధిదారులకు పది లక్షల రూపాయల చెక్కుల పంపిణీ

ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 06 : ప్రతిపాడు టిడిపి కార్యాలయం వద్ద ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం లబ్ధిదారులకు ఎమ్మెల్యే సత్య ప్రభ చెక్కులు అందజేశారు. భారత తపాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒక్కో లబ్ధిదారునికి రెండు లక్షల రూపాయలు చొప్పున ఇద్దరు లబ్ధిదారుల కుటుంబాలకు ఈ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం వంటి పథకాలు కుటుంబం కష్టకాలంలో ఉండగా అండగా ఉంటాయని , ముందుచూపు గల ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ వంటి పథకాలను వినియోగించుకోవాలని తద్వారా కుటుంబాలకు కష్టకాలంలో ఆసరా కల్పించిన వారవుతారని అన్నారు. తపాల శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ అనిల్ అంబేద్కర్ మాట్లాడుతూ 18 నుండి 65 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరు సంవత్సరానికి ?557 రూపాయలు కట్టడం ద్వారా ఈ భీమా ను పొందవచ్చని ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం సంభవిస్తే వైద్య ఖర్చులు నిమిత్తం 50 వేల రూపాయలు అదేవిధంగా ప్రమాదంలో మరణిస్తే 2 లక్షల రూపాయలు అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం సామాన్యులందరికీ తమ మీద ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఆసరాగా ఉండేందుకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం ద్వారా తీసుకురావడం జరిగిందని ఈ పథకాన్ని ప్రజలందరూ తపాలా శాఖ బ్యాంకుల్లో పొందవచ్చని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు మరియు తపాల శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

బీచ్ సుందరీకరణ పనులు పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులో తీసుకురావాలి

జిల్లా కలెక్టర్ షణ్మోహన్.

కాకినాడ.పెన్ పవర్ మార్చి 6 : కాకినాడ ఎన్టీఆర్ బీచ్ సుందరీకరణ పనులు నెల రోజుల్లో పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

గురువారం కాకినాడ రూరల్ సూర్యాపేట- ఎన్టీఆర్ బీచ్ లో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్..పర్యాటక, కాకినాడ నగరపాలక సంస్థ, పంచాయతీ, కుడా తదితర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలు, బీచ్ క్లీనింగ్, నూతనంగా చేపట్టబోయే వివిధ అభివృద్ధి కార్యకలాపాల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీచ్ ప్రదేశాలలో నిర్వహిస్తున్న క్లీనింగ్ పనులు సవ్యంగా లేకపోవడంపై జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, ఓ%డ%మ్ ఆపరేటర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీచ్ ప్రాంతానికి వచ్చే సందర్శకులు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించేందుకు అనువుగా బీచ్ పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో కాకినాడ బీచ్ సుందరీకరణ, పరిసరాలు శుభ్రంగా ఉంచడం వంటి పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అధికారులు మరింత దృష్టి సారించి నెల రోజుల్లో పనులను పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సముద్ర తీర ప్రాంతాల అభివృద్ధి పనులు చేపట్టిందని ఆయన తెలిపారు. కాకినాడ బీచ్ పార్క్ కు వచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్లాస్టిక్, తూటు, ఇతర పిచ్చిమొక్కలు తొలగించి క్లీన్ అండ్ గ్రీన్ గా బీచ్ పార్క్ ఉండేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో ట్రైనీ ఐపీఎస్ సుస్మిత, కాకినాడ నగరపాలక సంస్థ ఎస్ఈ కామేశ్వరరావు, జిల్లా పర్యాటకశాఖ అధికారి పసుపులేటి పోశయ్య, అసిస్టెంట్ టూరిజం అధికారి వి.త్రిమూర్తులు, ఏపీటీడీసీ ఏఈ వెంకటేష్, కుడా ఈఈ రామారావు, జిల్లా పంచాయతీ సిబ్బంది ఇతర అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

చిల్లులు బాబోయ్ చిల్లులు

తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 6: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లాను అభివృద్ధి చేయడంలో, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందంజలో ఉన్నారు. అదేవిధంగా కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ప్రముఖ టీడీపీ సీనియర్ నాయకులు పెండ్యాల అచ్చిబాబు నియోజకవర్గానికి అండదండలుగా ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో తాళ్ళపూడి మండలంలో రాజకీయ నాయకులు గోదావరి యేటి గట్టుకు తూట్లు పొడుస్తున్నారు. కొంత కాలానికి గోదావరి ఏటిగట్టు మిగిలే పరిస్థితి లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోదావరి గట్టు ప్రక్కన పొలం కలిగి ఉన్న నాయకులు గట్టును త్రవ్వేసి ఇసుక ర్యాంపులు వేస్తున్నారు. అదేవిధంగా గోదావరి గట్టు ప్రక్కన పొలంలేని నాయకులు గట్టు వద్ద పొలం లీజుకు తీసుకొని ఇసుక ర్యాంపులు వేయడం జరుగుతుంది. ఇలా ఇసుక ర్యాంపులు పేరుతో గట్టును త్రవ్వేసే కంటే ఉన్న ర్యాంపుల్లోనే ఇసుక రవాణా జరిపితే బాగుంటుందని చాలా మంది ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ ఎవరికి పడితే వారికి ర్యాంపులు ఇవ్వడం వల్ల ప్రకృతి వైపరీత్యాలను అదుపుకోలేమన్నది జగమెరిగిన సత్యం. గట్టును బలహీన పరచడం వల్ల వర్షాకాలంలో వచ్చే గోదావరి వరద ఉధృతికి గట్టు తెగి వరదలు వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు భయాందోళనకు గురవుతున్నారు. ఈ మధ్య కాలంలో తాడిపూడి ఇసుక ర్యాంపులో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. వారి చితి మంటలు ఆరకముందే కొత్త ర్యాంపులకు పనులు జరుగుతున్నాయి. ప్రజల ప్రాణాల మీదకి, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు నష్టం తెచ్చే, కొత్తగా ఇచ్చే ఇసుక ర్యాంపుల మీద ప్రజల నుండి ఇమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం ఓడిపోవడానికి ఇదొక కారణం అని చాలా మంది చెపుతున్నారు. అదేవిధంగా ఈ ప్రభుత్వంలో అంతకు మించి చాలా రెట్లు గోదావరి గట్లకు తూట్లు పొడుస్తున్నారని చాలామంది భావిస్తున్నారు. ఇలాంటి విషయాలలో ఆసితూసి అడుగులు వేయడం ప్రభుత్వ మనుగడకు మంచిదని చాలా మంది ప్రజలు భావన. జిల్లా కలెక్టర్ కొత్త ఇసుక ర్యాంపుల గురించి పునరాలోచన చేయాలని గట్టు ఏరియా ప్రజలు కోరుకుంటున్నారు.

మగువా.. ఓ మగువా..

మహిళలు తలుచుకుంటే అన్ని రంగాల్లో రాణించవచ్చు

విద్యుత్ శాఖ జగ్గంపేట ఏఈ మాధురి

మా స్వస్థలం తూర్పుగోదావరిజిల్లా పిట్టల వేమవరం. నేను ట్రిపుల్ ఈ బీటెక్ చదువుకున్నాను. మొదటగా నర్సాపురం యలమంచిలిలో విద్యుత్ ఏఈగా విధుల్లోకి చేరాను. చిన్ననాటి నుంచి ఇంజనీర్ అవ్వాలని నా కలగా పెట్టుకుని ఆ కలను సాకారం చేసుకోవడానికి ఎంతో కష్టపడ్డాను. అలా ప్రభుత్వ ఉద్యోగం సాధించగలిగాను. గతంలో రాజమండ్రి ఏఈగా పనిచేస్తున్న సమయంలో విద్యుత్ శాఖ ఎస్ఈ చేతుల మీదుగా ఉత్తమ ఆవార్డు తీసుకోవడం జరిగింది. తాజాగా జగ్గంపేట ఏఈగా విధుల్లోకి చేరాక రిపబ్లిక్ డే సందర్భంగా ఎస్ఈ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు తీసుకున్నాను. ఎప్పుడూ అవార్డులు కోసం కాకుండా నా పని నేను నిర్వర్తించాను. ఉన్నతాధికారులు గుర్తించి అవార్డులు అందించారు. మహిళలు తలుచుకుంటే పురుషులు కన్నా అన్ని రంగాల్లో రాణించగలరు.

మహిళలు డిజిటల్ రంగాన్ని సద్వినియోగపరుచుకోవాలి

ఐసీడీఎస్ సీడీపీవో ఎం.పూర్ణిమ

మా స్వస్థలం రాజవొమ్మంగి మండలం. నేను డిగ్రీ బీకాం చదువుకున్నాను. నేను చదువుకునే రోజుల్లో మా ఏజెన్సీ ప్రాంతాల్లో శిశుమరణాలు చూసి చలించిపోయాను. చిన్నారులు, గర్భవతులకు ఏదైనా సాయం చేయాలనే ఆలోచనతో అప్పుడే నిర్ణయించుకున్నా ప్రభుత్వ ఉద్యోగం సాధించి సేవ చేయాలని. యాదృచ్ఛికంగా నేను అనుకున్న డిపార్టుమెంటులో ఉద్యోగంలో చేరారు. 1996లో ఐసీడీఎస్ లో శంఖవరం ప్రాజెక్టులో జూనియర్ అసిస్టెంట్ గా చేరి దాదాపు ఇప్పటికి 29 సంవత్సరాలుగా ఇదే ఫీల్డులో కొనసాగుతున్నాను. జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్ గా సూపరిండెంట్ గా సేవలందించాను. జిల్లాల విభజనలో భాగంగా జగ్గంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టులో మొట్టమొదట సీడీపీవోగా మార్చి 2023లో బాధ్యతలు స్వీకరించాను. జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాల పరిధిలో అంగన్వాడీ సెంటర్లను పర్యవేక్షిస్తాను. మహిళలకు ఒక్కటే చెపుతా ప్రస్తుతం మనమంతా సాంకేతిక యుగంలో ఉన్నాం. ఇప్పుడు ఉన్న మహిలు సోషల్ మీడియాకు అంకితం కాకుండా డిజిటల్ ప్రపంచాన్ని మంచిగా ఉపయోగించుకుంటూ ఎదగాలి. డిజిటల్ మీడియాతో పక్కదారి పట్టకుండా జీవితాన్ని అందంగా మలుచుకోవాలి. అలాగే తల్లులు సాంకేతికతను ఉపయోగించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే పాతకాలపు వంటలను ఎలా తయారుచేయాలో నేర్చుకుని పిల్లలకు అందించడంలో తల్లి ప్రధాన పాత్ర వహించాలి.

మహిళలకు చదువు చాలా ముఖ్యం

జగ్గంపేట సీ.హెచ్.సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రెడ్డి మాధురి

మా స్వస్థలం విజయనగరంజిల్లా కొత్తవలస. మా నాన్నగారు చిన్నప్పుడు నాతో మనం పక్కవాళ్లకు సహాయపడేలా బ్రతకాలి అనేవారు. ప్రజలకు సేవలు చేయాలి అని మాట్లాడేవారు. ఆమాటలు నా గుండెల లోతుకి చేరాయి. అప్పుడే అనుకున్న డాక్టర్ అయ్యి పేదలకు సేవలందించాలని. ఆతపనతో ఎంబీబీఎస్ చదివాను. జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో 2023 జూలై లో మొదట పోస్టింగ్ లో చేరాను. ఎంబీబీఎస్ కావడంతో అన్ని రకాల వైద్య సేవలు అందించగలుగుతున్నాను. ప్రస్తుత మహిళలు, విద్యార్థినులకు చెప్పేదొక్కటే మహిళల జీవితంలో చదువు చాలా ముఖ్యం. చదువుకుంటూ భవిష్యత్ లో తమ కాళ్లమీద తాము నిలబడి ఆర్థికంగా స్థిరంగా ఉండవచ్చు. జీవితంలో ఎన్ని సవాళ్లు వచ్చిన ఎడ్యుకేషన్ ఉంటే వాటిని అధిగమించి ముందుకెళ్లచ్చు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రత్యేక కథనం

జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 6: మగువా మగువా.. లోకానికి తెలుసా నీ విలువా.. నీ సహనానికి సరిహద్దులు కలవా.. పరుగులు తీస్తారు ఇంటా... బయటా అలుపనేది లేకుండా.. ఇదెక్కడో సినిమాలో పాట మాత్రమే కాదు. నిజజీవితంలో మహిళలను ఆదర్శంగా తీసుకుని ఓ రచయిత రాసిన పాట. మహిళలకు ఈ భూమ్మీద అంత ప్రత్యేక ప్రాధన్యత ఉందని తెలియజేస్తుంది ఈ పాట. ప్రతీ ఇంట్లో ఉండే మహిళ నిద్రలేవకపోతే ఇంకా ఆరోజు తెల్లవారలేనట్లే. కోడి కూసే ముందే మహిళలేచి అన్ని పనులు చేస్తుంది. ఎప్పుడో పొద్దేక్కాక అన్ని పనులు చేసుకుని నిద్రిస్తుంది. అలసట లేకుండా అందరికీ అన్ని చేసి పెడుతూ తనను తాను పట్టించుకునే తీరిక లేకుండా రోజు గడిపేది ఒక్క మహిళ మాత్రమేననడంలో సందేహమేలేదు. ఆదిశక్తి రూపంలో మహిళను ఎంతో భక్తిగా కొలుస్తాం. మహిళ లేకపోతే జన్మే లేదు. అలాంటి ఆడవాళ్లను మనం ఎంత బాగా చూసుకోవాలి, ఎంత గౌరవించాలి, ఎంత ప్రేమించాలి, వారిని ఎంత ఆదర్శంగా తీసుకోవాలి. ప్రస్తుత తరుణంలో చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను తిప్పికొట్టేందుకు ప్రతీ ఇంట్లో మహిళ తమ మగపిల్లలకు ఆడపిల్లలను ఏవిధంగా గౌరవించాలో చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు తెలుపుతున్నారు. అలాగే ఆడపిల్లలు సైతం సమాజంలో ఏవిధంగా నడుచుకోవాలో చిన్ననాటి నుంచే వారికి గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ వంటి వాటిపై అవగాహన కల్పించాలంటున్నారు. ప్రస్తుతం మహిళలు పురుషులకు ధీటుగా ఎన్నో రంగాల్లో నిలబడుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ సెక్టార్లో పురుషులకు సమానంగా పోటీ పడుతున్నారు. పెళ్లి చేసుకున్నా సరే తాము అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకునేందుకు అన్ని రకాలుగా కృషిచేస్తూ రాబోయే తరానికి ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నారు. దీనిలో భాగంగా మార్చి 8వతేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జగ్గంపేట మండలంలో మహిళా అధికారులతో పెన్ పవర్ ప్రతినిధి ప్రత్యేక ఇంటర్వ్యూలు..

సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 6 :బడుగు బలహీన ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూతగా ఈ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు అన్నారు .గురువారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 లక్షల 38 వేల రూపాయల ఐదు చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలోని సీఎం సహాయ నిధి 70 చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ ,నాదెండ్ల మనోహర్ లకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నీ విమర్శిస్తే ఊరుకునేది లేదని వైసీపీ నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం, టీ నర్సాపురం, బుట్టాయిగూడెం జనసేన మండల అధ్యక్షులు తోట రవి, అడపా నాగరాజు, మెట్ట బుచ్చిరాజు ,టీ నర్సాపురం మండలం టిడిపి మండల అధ్యక్షులు పిన్నమనేని మధు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం అమ్మకాల విషయంలో జిల్లాల నిబంధనలో వెసులుబాటు కల్పించండి.

ఎమ్మెల్యే నల్లమిల్లి..



అనపర్తి పెన్ పవర్ మార్చి 6 రాబోయే రబీ పంటకు సంబంధించి పండించిన ధాన్యాన్ని రైతులు వారికి ఇష్టం వచ్చిన రైస్ మిల్లులకు అమ్ముకునే విధంగా జిల్లాల నిబంధనలకు వెసులుబాటు కల్పించి వారి ఇబ్బందులను తొలగించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గురువారం అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.

అసెంబ్లీ సమావేశాలలో రైతాంగం సమస్యల గురించి ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రస్తావించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ

గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు అంశం ఒక ప్రహసనంగా మారి రైతులు నానా ఇబ్బందులు పడాల్సి వచ్చేది. సీఎంఆర్ క్రింద కొనుగోలు చేసిన ధాన్యానికి 6 నుండి 8 మాసాల వరకు రైతులకు డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చొరవ తీసుకుని నాటి ప్రభుత్వం బకాయి పెట్టిన రూ 1674 కోట్ల బకాయిలను రెండు దఫాలుగా చెల్లించడం ఆనందదాయకం అన్నారు. 2024 ఖరీఫ్ కాలానికి 5.5 లక్షల మంది రైతులకు రూ 7,564 కోట్లు 48 గంటల లోపే చెల్లించడం జరిగిందన్నారు. ఇక్కడ అనేకమంది పెద్దలు చెప్పినట్లుగా ధాన్యానికి గిట్టుబాటు ధర పెంచాల్సి ఉందన్నారు. ఉదాహరణకు అనపర్తి నియోజకవర్గంలోని పెదపూడి మండలం కాకినాడలో ఉంది. కానీ ఆమండల రైతాంగానికి కాకినాడ జిల్లా రైస్ మిల్స్ చాలా దూరంలో ఉన్నాయి. ఆరైతాంగానికి బిక్కవోలు మండలం రైస్ మిల్స్ చాలా దగ్గరగా ఉన్నాయి. జిల్లా పరిధి వెసులుబాటు ఇచ్చి వారికి బిక్కవోలులో అమ్ముకునే అవకాశం కల్పిస్తే ఆ రైతులకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

ఈ విషయాన్ని నేను గతంలోనే మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళినా ఆచరణ సాధ్యం కాలేదన్నారు.

రైతుల సౌకర్యం దృష్ట్యా, ప్రయోజనాల దృష్ట్యా జిల్లా పరిధిలో కాకుండా రైతులకు ఎక్కడ అమ్ముకోవడానికి సౌకర్యం ఉంటుందో దానికి వెసులుబాటు కల్పించమని సభ ద్వారా మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 6:జీలుగుమిల్లి లో వేంచేసియున్న శ్రీ జగదాంబ అమ్మవారి 68వ వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు సూచించారు. గురువారం ఈ అమ్మవారి ఉత్సవాలను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ జగదాంబ అమ్మవారి దయవలన నేను ఎమ్మెల్యే అయ్యానని తెలిపారు .స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి జీలుగుమిల్లి మండలం నుండి ఎమ్మెల్యే అయ్యానని తెలిపారు. ఆరవ తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగే ఈ ఉత్సవాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరు ఈ ఉత్సవాలు విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, ఏలూరు జిల్లా బిజెపి కార్యదర్శి చాత్రాతి ప్రసాదు, శ్రీ జగదాంబ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ చిరి వెంకటేశ్వరరావు, జీలుగుమిల్లి మండల జనసేన, బిజెపి అధ్యక్షులు పసుపులేటి రాము, సుంకవల్లి సాయి, మాజీ జడ్పిటిసి బి రాజబాబు, ఎంపీటీసీ నాలి శ్రీను నాయకులు పదం వెంకటకృష్ణ, సిరి శ్రీను, కోలా మధు, సరిపెల్లి సత్యనారాయణ రాజు, గుడెల్లి లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, తదితర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి-తాసిల్దార్ శ్రీనివాసరావు

గంగవరం, పెన్ పవర్, మార్చి 6:మండలంలో రానున్న మూడు రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు తమ జాగ్రత్తలు తీసుకుని సురక్షితంగా ఉండాలని గంగవరం తాసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు. రానున్న మూడు రోజులు మండలంలో ఎండ తీవ్రత ఎక్కువగా 43 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ సంస్థ నిర్వహణ సంస్థ సూచించడం జరిగిందిన్నారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఎవరు ఉదయం 11 గంటల నుండి నాలుగు గంటల వరకు బయటకు రావద్దని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటికి వెళ్ళవలసి వస్తే తలకు నీడనిచ్చే విధంగా టోపీ గొడుగును ఉపయోగించుకోవాలని ఎక్కువగా ద్రవ పదార్థాలు తీసుకోవాలన్నారు. అలాగే ఎండ తీవ్రతతో అనారోగ్యం పాలు అయినట్లయితే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలని ఆయన సూచించారు.

రేషన్ బియ్యం అక్రమ రవాణా దోషులను కఠినంగా శిక్షించాలి

శాసనసభలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ.పెన్ పవర్ మార్చి 6 :గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పేదవాడికి అంద వలిసిన రేషన్ బియ్యాన్ని కాకినాడను కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు అక్రమంగా తరలించిన దోషులను కఠినంగా శిక్షించాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు గురువారం శాసనసభలో ప్రశ్నోత్తర సమయంలో ప్రశ్నించారు.

ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ పేదవాడికి అందవలసిన రేషన్ బియ్యాన్ని గత వైసిపి ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కలిసి లక్షల టన్నుల బియ్యాన్ని కాకినాడ కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు తరలించి వేల కోట్ల రూపాయలను ప్రభుత్వ ప్రజాధనాన్ని దోచుకున్నారని, సివిల్ సప్లై చైర్మన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా తన కుటుంబ సభ్యులనే పెట్టుకుని మానస క్వాలిటీ ఎంటర్ప్రైజెస్ ద్వారా రేషన్ బియ్యంను ఇతర దేశాలకు తరలించారని, ప్రతిపక్ష పార్టీగా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన గత పాలకులు స్పందించలేదని, తూతు మంత్రముగా కింద స్థాయిలో కొంతమంది వ్యక్తులపై కేసులు నమోదు చేసి జగన్ రెడ్డికి ద్వారంపూడి దోపిడీకి గత పాలకులు అధికారులు సహకరించారని, కాబట్టి గత వైసిపి ఐదేళ్ల పాలనలో కాకినాడ కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు తరలించిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కుంభకోణంపై దర్యాప్తు చేపట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పౌరు సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ బియ్యం అక్రమ రవాణాన్ని పూర్తిగా అరికట్టడం జరిగిందని, గత పాలకులు చేసిన రేషన్ బియ్యం అక్రమ రవాణాపై లోతుగా దర్యాప్తు చేపట్టి దోషులను త్వరలోనే శిక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 6: జగ్గంపేట మండలంలో నరేంద్రపట్నం, ఇర్రిపాక, మర్రిపాక, 11కెవి ఫీడర్ నందు మరమ్మత్తుల కారణంగా శుక్రవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుస్తుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇర్రిపాక, నరేంద్రపట్నం, మామిడాడ గ్రామాలకు విద్యుత్ ఉండదన్నారు. అలాగే 11కెవి ఇండస్ట్రియల్ ఫీడర్, నరేంద్రపట్నం ఫీడర్ నందు మరమ్మత్తుల కారణంగా ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు బాలాజినగర్, జగ్గంపేటలో ఉన్న థియేటర్స్ కు, గుర్రంపాలెం, గొల్లలగుంట గ్రామాలకు, బోర్ లకు, రామవరం, మర్రిపాక చేపల చెరువులకు, టవర్ కాలనీ, కాండ్రేగుల, బావవరం గ్రామాలకు మరియు బోర్ లకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కావున విద్యుత్ వినియోగదారులంతా ఈ విషయాన్ని గమనించి డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని ఆయన కోరారు.

ఈనెల 8, 9 తేదీల్లో ధ్యానంపై శిక్షణ

పెనుమంట్ర,పెన్ పవర్,మార్చి-06:మండలంలోని మార్టేరు పంచ గ్రామ రెడ్డి సేవాసం సేవా సంఘము ఆధ్వర్యంలో స్థానిక రెడ్డి కళ్యాణ మండపం నందు యోగ గురువు పడాల రామచంద్రారెడ్డిచే యోగ శిక్షణ నిర్వహించబడును. ఈ తరగతులు ఈనెల 8, 9 శనివారం, ఆదివారం తేదీలలో ధ్యానం శిక్షణ తరగతులు రామరాజు, రామచంద్ర మిషన్, హైదరాబాద్ వారిచే నిర్వహించబడును. కావున యావన్మంది ధ్యానం శిక్షణా తరగతులలో పాల్గొని మానసిక శారీరక ఆరోగ్యం పొందవలసిందిగా పంచ గ్రామారెడ్డి సేవా సంఘం కోరింది.

మూగజీవాల దాహార్తి తీర్చేది ఎవరు?

వై రామవరం, పెన్ పవర్,మార్చి 6: వేసవి తాపంతో మూగజీవాలు దాహార్తిని తీర్చుకోవడం కోసం అల్లాడిపోతున్నాయని, దాహార్తిని తీర్చే నాధుడే లేడాఅని పలువురు వాపోతున్నారు.

మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రత బాగా పెరిగిపోయిందని, మధ్యాహ్నం పూట వడగాల్పులు కూడా అధికమయ్యాయి అని స్థానికులు అంటున్నారు. మూగజీవాలు దాహార్తిని తీర్చుకునేందుకు నీటి సౌకర్యం లేకపోవడంతో, హొటల్లో వద్ద ఉన్న మురుగు నీటిని త్రాగి దాహార్తిని తీర్చుకుంటున్నాయని స్థానికులు అంటున్నారు. ఏజెన్సీలో వేసవికాలంలో ప్రతి సంవత్సరము ఇదే పరిస్థితిని మూగజీవాలు ఎదుర్కొంటున్నాయని అంటున్నారు. సకాలంలో త్రాగడానికి నీరు లేకపోవడంతో మూగజీవాలు మరణించిన సంఘటనలు అనేకం ఉన్నాయని స్థానికులు అంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి మూగజీవాలు దాహార్తిని తీర్చేందుకు ప్రతి గ్రామ కూడలిలో నీటితోట్టెలు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

వాదాల కుంటలో పొగాకు బ్యారన్ దగ్ధం

గోపాలపురం, పెన్ పవర్, మార్చి 6. మండలంలోని వాదాలకుంట గ్రామంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో లక్షలాది రూపాయలు విలువ చేసే వర్జీనియా పొగాకు, బ్యారన్ దగ్ధమయింది. గ్రామానికి చెందిన గెడా కుమారికి చెందిన బ్యారన్ లో వర్జీనియా పొగాకు క్యూరింగ్ కు నింపారు. క్యూరింగ్ జరుగుతున్న సమయంలో ప్రమాదవశాత్తు పొగాకు కర్ర బీటు గొట్టంపై పడడంతో మంటలు చెలరేగాయి. ఈ మంటలు బ్యారన్ మొత్తం ప్రాకాయి. స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నం చేయడంతో పాటు విషయాన్ని జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్రానికి తెలియజేశారు. వారు హుటా హుటిన వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే పొగాకు కాలి బూడిదయింది. నష్టం సుమారు 6 లక్షల రూపాయలు ఉంటుందని జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్రం అధికారి అబ్రహం తెలిపారు. అహర్నిశలు శ్రమించి పండించిన పంట కళ్ళ ఎదుట కాలి బూడిద అయిపోవడంతో బాధిత రైతు కంటనీరు పెడుతున్నారు. లక్షలాది రూపాయలు విలువ చేసే పొగాకు అగ్నికి ఆహుతి అయిందని గగ్గోలు పెడుతున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి -ఎస్సై సతీష్

గోపాలపురం, పెన్ పవర్, మార్చి 6.

నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని గోపాలపురం ఎస్సై కే సతీష్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో మహిళా రక్షక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది వివిధ పాఠశాలల విద్యార్థులతో గురువారం సమావేశం నిర్వహించారు. బాలికల రక్షణ చట్టాలు, విద్యాహక్కు చట్టం, మహిళ చట్టాలు తదితర వంటి వాటి గురించి అవగాహన కల్పించారు. అలాగే వ్యక్తిగత సమస్యలు వచ్చినప్పుడు బాలికలు ఏ విధంగా స్పందించాలి వాటి నుండి ఎలా తప్పించుకోవాలి అనే విషయాలను వివరించారు. ఆపద వచ్చినప్పుడు పోలీసులను ఆశ్రయించాలని, అలాగే ఆకతాయిల నుండి తమను తాము ఎలా రక్షించుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దువ్వాడ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

రాష్ట్ర అగ్ని కుల క్షత్రియ డైరెక్టర్ తిరుమాని కుమార్ స్వామి

కాకినాడ.పెన్ పవర్ మార్చి 6 :రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై ఎమ్మెల్సీ దువ్వాడ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర అగ్ని కుల క్షత్రియ డైరెక్టర్ తిరు మాని కుమార్ స్వామి తీవ్రంగా ఖండించారు, గురువారం ఆయన కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో ఆయన స్వగృహం వద్ద ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని తిట్టమని మీకు ఆ స్క్రిప్ట్ ఎవరు పంపించారని, ఆ స్క్రిప్ట్ చదవటానికి మీకు ఎంత ఇచ్చారు చెప్పండి. ఇప్పటికి స్వపక్షము లో విపక్షముల ప్రజా సమాసాలపై పోరాటం కొనసాగిస్తున్న జనసేన పార్టీ మాత్రమే అని వైఎస్ఆర్సిపి పార్టీ కాదని

ప్రతిపక్ష హోదా అనేది అడుక్కోకూడదు అది ప్రజా అభిమానం తో సంపాదించుకోవాలని కానీ మీకు ప్రజలు మిమ్మల్ని మీ పార్టీ ని తిరస్కరించారని,

ఒక్కసారి అధికారం ఇచ్చినందుకే రాష్ట్రాన్ని భ్రష్టు పఠించారు , ఆలయాలు ధ్వాంసం చేసారు , ఆర్థిక విధ్వంసం చేసారు, రౌడీలను , క్రిమినల్స్ ను , సంఘవిద్రోహ శక్తులను పెంచి పోషించారు . జరిగిన నష్టాన్ని పూడ్చి మళ్లీ రాష్ట్రాన్ని ప్రగతి పదం నడిపించే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి వాగ్దానాని నెరవేరుస్తుందని

మీ నాయకుడు జగన్ కోసం కాకుండా ప్రజల కోసం పని చేసుంటే మీకు ఈ పరిస్థితి వచ్చేది కాదు , ఇప్పటికైనా బుద్ధి తెచుకోకుంటే మీరు మీ పార్టీ కనుమరుగైపోవటం కాయం. మీ నీచ,స్వార్ధ రాజకీయాలు మాని ప్రజల కోసం పనిచేసి రాష్ట్ర అభివృద్ధి కి సహకరించాలని సూచించారు.

రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు. సతీష్

గోపాలపురం, పెన్ పవర్, మార్చి 6.జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు గోపాలపురం తెలిపారు. గోపాలపురం దేవరపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రమాదాలను నివారించేందుకు జాతీయ రహదారికి ఇరువైపులా శుభ్రం చేస్తున్నామన్నారు. గతంలో కురిసిన వర్షాలకు రోడ్డు వెంబడి ఉన్న చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి వాహనదారులకు కొంత ఇబ్బంది కలిగిస్తున్నాయన్నారు. ముఖ్యంగా మలుపు తిరిగే ప్రదేశాల్లో ఇవి ఉండడం వల్ల వాహనదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకుంటుందన్నారు. వాటిని నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. యంత్రాల సహాయంతో జాతీయ రహదారికి ఇరువైపులా శుభ్రం చేస్తున్నామన్నారు. గోపాలపురం మండలం జగన్నాథపురం గ్రామం నుండి ఈ పనులు ప్రారంభించామన్నారు. వాహనదారులు పరిమిత వేగంతో వాహనాలను నడపాలని ఎస్సై కోరారు.

డీఎల్‌పీవో సంపద కేంద్రాలు సందర్శన

కాజులూరు,పెన్‌పవర్,మార్చి6: మండల పరిధిలోని చెత్త సంపద కేంద్రాలను గురువారం డీఎల్‌పీవో అన్నామని బృందం సందర్శించి ,పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఆమె ముందుగా శలపాక గ్రామంలోని ఎస్ డబ్ల్యూఎం షెడ్ పరిశీలించారు.పొడి చెత్త,తడి చెత్తను గ్రామంలో డోర్ టు డోర్ సేకరించి షెడ్‌కు తరలించి వర్మీ కంపోస్టు తయారు చేయాలన్నారు. చెత్తన సేకరించి వర్మీ కంపోస్టు తయారు చేయు విధానాన్ని ఆమె క్లప్ మిత్రాలకు అవగాహన కల్పించారు.అనంతరం తణుకువాడ, చేదువాడ, కాజులూరు తదితర గ్రామాల్లో ఆమె చెత్త సంపద కేంద్రాలను పరిశీలించి పంచాయతీ సిబ్బందికి పలు సూచలను తెలియజేశారు.అలాగే ప్రతీ గ్రామంలో హౌస్ టాక్స్ మార్చి నెలాఖరుకు పూర్తిచేయాలన్నారు.శలపాక గ్రామపంచాయతీలో డీఎల్‌పీవో పంచాయతీ సిబ్బందితో సమీక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతుల గనిరాజు,పంచాయతీ కార్యదర్శి డి.ప్రతాప్,వెల్ఫేర్ అసిస్టెంట్ పి.సుధాకర్, డి.ఏ భాస్కర్ రావు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేశ్వరరావు,మహిళా పోలీస్,తదితరులు పాల్గొన్నారు. అనంతరం గొల్లపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు, క్లాప్ మిత్రా సిబ్బందికి సూచించారు.హౌస్ టాక్స్ నెలాఖరకు నూరు శాతం వసూళ్లు చేయాల్సిందేనని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్యదర్శులు కర్రి ఈశ్వరి, కె అనంతలక్ష్మి, బి హేమ దేవి,డి ప్రతాప్, కె రవి,కె సూరిబాబు,ఎండి జలాల్,ఎం శ్రీనివాస్,ఏవో వెంకటరెడ్డి, డీపీఆర్‌సీ రమాకృష్ణ, ఈవోపీఆర్డీ ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూళ్లపై పంచాయతీ సిబ్బంది దృష్టి సారించాలి.

-చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన పెద్దాపురం డి ఎల్ పి ఓ, బాలామణి.

కిర్లంపూడి, పెన్ పవర్,మార్చి 6 : ఇంటి పన్నుల వసూళ్లపై పంచాయతీ సిబ్బంది దృష్టి సారించాలని పెద్దాపురం డి ఎల్ పి ఓ, బాలామణి అన్నారు. గురువారం మండల కేంద్రంమైన కిర్లంపూడిలో ఉన్న జగపతినగరం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఇంటి పన్నుల వసుళ్ళపై పంచాయతీ కార్యదర్శి ఎన్టీఆర్,రమేష్ బాబును ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంటిటింటికి వెళ్లి నూరు శాతం ఇంటి పన్నులను వసూళు ్ళ చేయాలని సూచించారు.అనంతరం కిర్లంపూడిలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి కేంద్రం నిర్వహణపై పలు సలహాలు,సూచనలు సిబ్బందికి అందజేశారు. ఇంటి పన్నులు వసూలు చేయడమే కాకుండా, పారిశుధ్యం మెరుగుదలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవానికి భారీ ఏర్పాట్లు.

కిర్లంపూడి,పెన్ పవర్,మార్చి 6: మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఎనిమిదవ వార్షిక కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 9 నుండి 14వ తేదీ వరకు నిర్వహించే కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ చైర్మన్ పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో ఆలయం వద్ద పందిరి వేయుటకు గురువారం కొబ్బరికాయ కొట్టి ముహూర్తం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పెంటకోట నాగబాబు మాట్లాడుతూ ఈ నెల 10 న ఆలయ వద్ద స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపా కటాక్షములు పొందాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం

గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మార్చి 6 : ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటీడీఏ సమావేశపుహాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన ప్రధాన ఉపాధ్యాయులతో, పదవ తరగతి పరీక్షాల చీఫ్ సూపర్డెంట్లతో, డిపార్ట్మెంట్ అధికారులతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు, ఏజెన్సీ డీఈవో. వై.మల్లేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ 2025 పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు ఎక్కడికక్కడ పరీక్ష కేంద్రాలలో లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్చి 17న తెలుగు, మార్చి 19న హిందీ, మార్చి 21న ఇంగ్లీష్, మార్చి 22న సంస్కృత, మార్చి 24న లెక్కలు, మార్చి 26న ఫిజికల్ సైన్స్, మార్చి 28న బయాలజీ సైన్స్, మార్చి 29న ఒకేషనల్ కోర్స్, మార్చి 31న సోషల్ స్టడీస్ పరీక్షలు ఈనెల 17వ తారీకు నుండి ఈనెల 31 వ తారీకు వరకు ప్రతిరోజు ఉదయం 9 30 గంటల నుండి 12 45 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని అన్ని పరీక్ష కేంద్రాలకు పదవ తరగతి పరీక్షలు రాసే అభ్యర్థులు పావు గంట ముందు పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రశాంతంగా పకడ్బందీగా పరీక్షలు రాసే విధంగా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఈ సమావేశంలో టెన్త్ క్లాస్ ఎగ్జామినేషన్ అసిస్టెంట్ కమిషనర్ శశి కుమార్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయ భాస్కర్, డి ఆర్ పి రత్నరాజు, మండల విద్యాశాఖ అధికారి యం. సత్యనారాయణ, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, అన్ని పాఠశాలలకు సంబంధించిన ప్రధాన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరం- శ్రీనివాస్

గోపాలపురం, పెన్ పవర్, మార్చి 6. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని గోపాలపురం ఎంపీడీవో బిఎస్ శ్రీనివాస్ అన్నారు. తడి పొడి చెత్తలపై గోపాలపురంలో గురువారం గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక గ్రామ కార్యదర్శి అనురాధ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం పాడవేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అధికారులు ఏర్పాటు చేసిన వాహనాల్లో తడి పొడి చెత్తను వేరువేరుగా వెయ్యాలన్నారు. పరిశుభ్ర వాతావరణం కు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల ఐక్యవేదిక సమావేశం

పాడేరు,పెన్ పవర్ మార్చి 06. అల్లూరి జిల్లా పాడేరు కేద్రంలో భావన నిర్మాణ కార్మికుల ఐక్యవేదిక కార్యక్రమంలో శ్రీ మోద ఉమా నీలకంఠేశ్వర ఎలక్ట్రిషన్ ప్లంబర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు ఆధ్వర్యంలో శ్రీ మోదమంబ తాపీ మేస్త్రీ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి వరబోయిన రాంబాబు,కొర్ర కేశవరావు,
శ్రీ మోదమంబ పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓలీసు బుంజు బాబు, తుడుము సింహాద్రి, విశ్వబ్రాహ్మణ కార్పెంటర్ సంఘం అధ్యక్షులు కొమ్మోజి వెంకటరమణ శ్రీశైల%శీ% నానాజీ, ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు,సందడి దామోదర్,సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కోర్ర సంజీవరావు,చింతా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినటువంటి భవన నిర్మాణ కార్మికుల ఐక్యవేదిక ముఖ్య కార్యచరణ కొరకు సమావేశం నిర్వహించరు ప్రతి ఒక్క కార్మికుని సంక్షేమం కోసం అన్ని సంఘాల అధ్యక్షులు యొక్క ఐక్యవేదికను ఏర్పాటు చేశారు వృత్తిపరమైనటువంటి ఆటంకాలను తొలగించే ప్రయత్నలు సరిచేసి విధంగా కార్యచరణ పొందించరు ఈ కార్యక్రమంలో మోదమాంబ తాపీ మేస్త్రీ సంఘం ముఖ్య నేతలు టి.నాగబాబు,
కె.సింగన్న,కె.శివ,ఎలక్ట్రిషన్ ముఖ్య నేతలు మఠం.స్వామి నాయుడు,పొట్టూరి బబ్లు, సర్మాండ వరప్రసాద్, పట్నాయక్ శేఖర్,పెయింటర్స్ ముఖ్య నేతలు కే.సంతోష్ కుమార్,వి.సత్తిబాబు,మూర్తి, విశ్వబ్రాహ్మణ కార్పెంటర్ సంఘం ముఖ్య నేతలు మనసాల మంగరాజు అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

పలకజీడి లో 25 వారపు సంత షెడ్లు దగ్ధం .

కొయ్యూరు,పెన్ పవర్ మార్చి 6: పలకజీడి వారపు సంత మార్కట్ లో ప్రమాదవశాత్తు చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో 25 షెడ్లు పూర్తిగా దగ్ధం అయి వ్యాపారులకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో షెడ్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయిపోవటంతో కొన్నేళ్ళు గా ఈ వారపు షెడ్లు నే నమ్ముకుని వ్యాపారం చేసే ఏబై మంది వరకు చిరువ్యాపారులకు నష్టం వాట్టిలిగా వారం వారం ఇదే ప్రధాన జీవనాధారంగా వ్యాపారం చేసే వారందరికీ ఈ నష్టంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొయ్యూరు మండలం నకు అతి మారుమూల (125కిలోమీటర్లు దూరం) నున్న యూ. చిడిపాలెం పంచాయితీ పలకజీడి లో కొన్నేళ్లుగా ఆయా పరిధిలో ఉండే 20 శివారు గ్రామాల గిరిజనుల నిత్యావసర సరుకులు క్రయ, విక్రయాలకు ఇదే ప్రధాన వారపు సంత కూడలి. వారం సరిపడే సరుకులన్ని వారికి దగ్గరగా ఉండే ఈ పాలకజిడి సంతలోనే కొనుగోలు వెళుతుండే పరిస్థితి. గురువారం చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో ఇక్కడ మార్కెట్ లో దాదాపు సంత షెడ్లు అన్నీ అగ్నికి దగ్ధం అయ్యాయి. సర్పంచ్ దడేల రమేష్ వారపు సంత లో దగ్ధం అయిన పరిస్థితి పై స్పందించి సమాచారాన్ని రెవెన్యూ, ఇతర శాఖల అధికార్లు కు పిర్యాదు చేశారు. ఇక్కడకు దగ్గరలోనే కొండ ఉండటం, దీనికి మరింత సమీపంలోనే వారపు సంత ఉన్న నేపథ్యంలో వేసవి వేడిమి ప్రభావంతో కర్రలు రాజుకుని మంటలు చెలరెగటంతోనే ఈ సంత మార్కెట్ అగ్ని ప్రమాదానికి గురైనట్టుగా అభిప్రాయం వ్యక్తం చేసారు. దీంతో ఈ సంతకు సుదూర ప్రాంతం నుంచి వచ్చే వందలాది గిరిజనులకు ఈ మార్కెట్ దగ్ధం తో తీవ్ర ఇబ్బంది పడవలసివస్తుందని తెలిపారు.

పిఠాపురం సభను విజయవంతం చేయాలి -సువర్ణ రాజు

గోపాలపురం, పెన్ పవర్, మార్చి 6.
జనసేన పార్టీ ఆధ్వర్యంలో పిఠాపురం లోని చిత్రాలలో జరగబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి నియోజక వర్గం నుండి అధిక సంఖ్యలో జన సేన వీర సైనికులు వీర మహిళలను తరలించా లన్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం దేవరపల్లి గ్రామంలో ఉన్న బి హెచ్ఎస్ ఆర్ %డ% వి ఎల్ ఎం కళాశాలలో జరగబోయే సమావేశానికి నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు కార్యకర్తలు రావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం కు సంబంధించిన విషయాలపై చర్చించడం జరుగుతుందన్నారు. అలాగే వివిధ గ్రామాల నుండి వచ్చే నాయకుల అభిప్రాయాలను తెలుసుకోవడం, కార్యక్రమాన్ని విజయవంతం చేయడం వంటి విషయాలపై మాట్లాడడానికి జనసేన నాయకులు రావాలని సువర్ణ రాజు ఒక ప్రకటనలో తెలిపారు

రైతు విశిష్ట సంఖ్య నమోదు ప్రక్రియ పరిశీలించిన జగ్గంపేట ఏవో

జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 6: రైతుల విశిష్ట సంఖ్య నమోదు ప్రక్రియను గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు సమర్థవంతంగా నిర్వహించాలని జగ్గంపేట మండల వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్ అన్నారు. జగ్గంపేట గ్రామంలో రైతు సేవా కేంద్రం 2లో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులకు చేస్తున్న విశిష్ట నమోదు ప్రక్రియను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో రైతులు వారి భూములకు సంబంధించి వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. ఇప్పటివరకు జగ్గంపేట మండలంలో సుమారు 8700 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. మిగిలిన రైతులు కూడా త్వరితగతిన రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ డిజిటలైజేషన్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట సంఖ్య అందిస్తుందన్నారు. ఇది ఆధార్ తరహాలో నంబర్ ఉంటుందన్నారు.
ఈ సంఖ్యను పొందడం ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుందని ఏవో శ్రీరామ్ తెలిపారు.

ప్రజా సేవలో ముందుంటా. !

బాధితుడికి రూ. 10,000 ఆర్థిక సాయం చేసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

విశాఖ దక్షిణం పెన్ పవర్ మార్చి 6 : అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తున్న జగన్మో హన్ రెడ్డి ఆశయ సాధనకు తానెల్లప్పుడు ప్రజా సేవకు ముందుంటానని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. 31 వ వార్డ్ కృష్ణ గా ర్డెన్ లో నివసిస్తున్న యువకుడు వోదుసుల నా గరాజు వెన్నుపూస విరిగి ఆపరేషన్ చేయలేని స్థితిలో మంచానికి పరిమితం ఉన్నారన్న విష యాన్నిఅధ్యక్షుడు బాపు ఆనంద్ ద్వారా తెలు సుకున్న ఆయన ఆ వార్డు, దక్షిణ వైసీపీ నేత లతో కలిసి బాధితుడు ఇంటికి వెళ్లి పరామర్శిం చారు. అతని కుటుంబానికి సొంత నిధులతో ఆర్థిక సాయంగా రూ. 10,000 రూపాయలు అందచేసారు, వాసుపల్లి మాట్లాడుతూ తమ పార్టీ సిద్దాంతం ప్రకారం ప్రజాసేవకు అంకితమ య్యానని చెప్పారు.బాధితుడు కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. అధి కార పార్టీ కక్షలకు బలైపోతున వైసీపీ నాయకు లకు, కార్యకర్తలకు పార్టీ అండగాఉంటుందన్నా రు.ప్రస్తుతం రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలుకావటం లేదని, రెడ్ బుక్ రాజ్యమేలు తుందని వాసుపల్లి ఆరోపించారు, కక్ష పూరితం గా వ్యవహరించి తప్పులమీద తప్పులు చేస్తు న్న కూటమి పాలనపై ప్రజలు విసిగిపోతున్నా రని మరలా వైఎస్ఆర్సిపి అధికారంలోకి రావ డం తధ్యమంటూ జోశ్యం చెప్పారు. బాదితుని ఇంటికి వెళ్లి సహాయం చేసిన వాసుపల్లికి స్థా నిక నాయకులు బాపు ఆనంద్ సహా పలువురు కార్యకర్తలు దుస్సాలువాతో సన్మానం చేసారు. కార్యక్రమంలో 31వార్డు బాపు ఆనంద్, పిలకా మోహన్, కాండ్రేగుల నాయుడు, పెంటకోట నాగరాజు, రాము, మస్తాన్, నోడగల కిషోర్, బర్ల వీరుబాబు.స్టేట్ మాజీ డైరెక్టర్ రేసు అనురా ధ, 29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు,33వ వార్డ్ అధ్యక్షులు ముత్తాబుత్తుల రమేష్,42 వ వార్డ్ అధ్యక్షులు భీశెట్టి ప్రసాద్, ఎన్నమ్మ తల్లి గుడి చైర్మన్ లండన్ రమణ,సౌత్ క్రిష్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సువార్త రాజు, సౌత్ మహిళా అధ్యక్షులు వాసుపల్లి బంగారమ్మ, సౌత్ యువ జన విభాగం అధ్యక్షులు తాడి రవితేజ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్, సోషల్ మీడి యా అధ్యక్షులు భేవర మహేష్, కల్చరల్ వింగ్ అధ్యక్షులు సూర్య నాయుడు, మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు అప్పారావు, దూడ అప్పా రావు,సాగర్, నౌషద్, చింతకాయల వాసు, అ చ్యుత్, చేపల రాజు, తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథం కలిగి ప్లాంకులు పెన్లు పంపిణీ చేసిన డాక్టర్ తేడబారికి సురేష్ కుమార్

పాడేరు,పెన్ పవర్ మర్చి 06. అల్లూరి జిల్లా జి. మాడుగుల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల లో పదో తరగతి పరీక్షలు రాయబోయే 80 మంది విద్యార్థినిలకు డాక్టర్ వై.ఎస్.ఆర్,టి.ఎస్.ఆర్ చారిటబుల్ చైర్మన్ వై డాక్టర్ తేడబారికి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పెన్లు ప్లాంకులను పంపిణీ చేసారు ఈ సందర్భంగా సురేష్ కుమార్ పత్రిక సమావేశం మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినిలు మంచి ఫలితాలు ఫలితాలు సాధించి పాఠశాలకు,మీ గ్రామాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.పరీక్షల సమయం మానసికంగా ధృఢంగా ఉండాలని,ఎక్కువగా నీరు తాగాలని,ఒత్తిడికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజు మాజీ ఎంపీపీ శ్రీ వెంకట గంగరాజు రామరాజు ప్రధానోపాధ్యాయురాలు పి.సుభద్రమ్మ జె.తెల్లబాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పల్లిపాలెం మహిళా మృతి

కాజులూరు, పెన్ పవర్, మార్చి 6: కాజులూరు మండల పరిధిలోని పల్లి పాలెం గ్రామ శివారు కాలా వారి పేటకు చెందిన జిత్తుగ భవాని (38) ఏలూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందారు. స్థానికులు చెప్పిన వివరాలు ప్రకారం జిత్తుగా అప్పారావు భార్య భవానీలు గత కొంత కాలం క్రితం హైదరాబాదులో జీవనోపాధి కోసం వెళ్లారు. భర్త అప్పారావు సెక్యూరిటీగా పని చేస్తుండగా, భార్య పలువురు ఇంటి వద్ద పనిచేస్తుందన్నారు.ఈ క్రమంలో బంధువుల వివాహం నిమిత్తం కాకినాడ వస్తుండుగా ఏలూరు వద్ద ఈమె ఎక్కిన ప్రైవేట్ ట్రావెల్ బస్సును లారీ ఢీకొనడంతో భవానితోపాటు నలుగురు మృతి చెందారు.ఈమెకు ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు ఇంజనీరింగ్ చేస్తుండుగా చిన్న కుమారుడు ఇంటర్మీడియట్ చదువుతున్నాడని సమాచారం.

విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కు పూరిల్లు దగ్ధం

వి.ఆర్.పురం పెన్ పవర్.మార్చి 6: మండలంలోని రామవరం పంచాయితీ పరిధిలోని రామవరం పాడు గ్రామంలో గురువారం సోలా నరసింహారావు తటాకుల గృహము హఠాత్తుగా విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కావడంతో పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది.ఆసమయంలో గృహాములో ఎవరూ లేరు.అందరూ మిర్చి కోతలకు వెళ్లారు. గృహాములో ఉన్న వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతి అవడంతో కుటుంబసభ్యులు బోరున కన్నీళ్లు పెట్టుకున్నారు కట్టుబట్టలతో రహదారిపైన పడ్డారు.సోలా నరసిహారావు గృహాములో ఒరిస్సా నుంచి వచ్చిన వలస మిర్చి కూలీలు 15 మంది అదే గృహాలో ఉంటున్నారు.వాళ్ళ సామన్లు బట్టలు,రేషన్,కష్ట పడి పనిచేసిన నగదు 1లక్ష 30 వేలు రూపాయలు అగ్నికుఆహుతి కావడంతో ధిక్కుతోచని స్థితి లో పడ్డారు.ఇలాంటి సంఘటనలు అదే గృహాములో జరగడం ఇది మూడో సారి ఇంతకు ముందు కూడా ఇలా జరిగిందని,కుటుంబ సభ్యులు తెలిపారు.సోలా నరసింహారావు కుటుంబాన్ని అన్నివిధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని,గ్రామస్థులు కోరారు.

ఐసిడిఎస్ అధ్వర్యంలో మహిళా దినోత్సవ ర్యాలీ...

కురుపాం, పెన్ పవర్, ఫిబ్రవరి – 6, కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి కె. విజయ గౌరీ గారి ఆధ్వర్యంలో తేది మార్చి 1నుండి 8వ తేదీ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో ఆఫీస్ లో గురువారం సచివాలయం సిబ్బంది స్కూల్ టీచర్స్ , అంగన్వాడీ టీచర్స్ తో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఆఫీస్ నుంచి రావాడ జంక్షన్ వరకు లింగ వివక్షత మరియు బాలికలు విద్య ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరిస్తూ స్లొగన్స్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ భవాని,జానకి , గౌరి మరియు శ్రావణి డి.కు.పి.యు. నుండి డి.వి.పి.%శీ% ఎ. సత్యనారాయణ గారు మరియు , డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రాజశేఖర్ గారు పోషన్ అభియాన్ భాగ్యలక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ పై సిఎం వెంటనే స్పందించాలి

157వ రోజు నిరసన దీక్షలో సిఐటియు ప్రధాన కార్యదర్శి కే.సత్యనారాయణ డిమాండ్

స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 6:
హాస్పిటల్ ప్రైవేటీకరణ పై రాష్ట్ర లో ఉన్న టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం కూడా స్పందించాలి విశాఖపట్నం వచ్చిన చంద్రబాబు నాయుడు హాస్పిటల్ ప్రైవేటు పై స్పందించాలని కోరుతున్నామని.157 రోజులుగా చేపడుతున్న దీక్ష ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరం అని,హాస్పిటల్ టెండర్‌కు వచ్చినవారినిఅడ్డుకోవాలని,వారినితరిమి కొట్టాలని సిఐటియు ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ పిలుపునిచ్చారు.ప్రైవేటీకరణ నిర్ణయం అనైతికమని, హాస్పిటల్ అభివృద్ధి కార్మికుల కృషితోనే సాధ్యమైందని, సుమారు 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేట్ వారికి అప్పగించడం అనర్థమని తెలిపారు.విశాఖపట్నం పోర్టు విశాఖ అభివృద్ధికి కీలకమని, ప్రతీ ఏటా మున్సిపాలిటీకి సగటున 65 కోట్ల రూపాయలు పన్నులు కడుతున్న పోర్టును ప్రైవేట్ వారికి ఇచ్చి ధారాదాత్తం చేయడం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తుందని అన్నారు.
వాయిదాలు వేయడం కాదు పూర్తిగా టెండర్లు రద్దు చేయాలి. ఈ వాయిదాలు వేయడం కూడా కార్మిక వర్గ పోరాట ఫలితమే.
పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్లు, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ, ప్రైవేటీకరణపై తీసుకున్న నిర్ణయం అన్యాయమని, ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ కొనసాగితే, కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని అయన హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.జగన్, జె.సత్యనారాయణ, గణేష్, నాయుడు , రాజగోపాల్ రాఘవులు, కే ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ14 న మహాధర్నా

అఖిలపక్ష కార్మిక సంఘాలు తరలిరండి:జెఎసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు

స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 6:స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలని,సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14 న అఖిలపక్ష కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు,అఖిలపక్ష కార్మిక ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు తెలిపారు. గురువారం జగదాంబ దరి సిఐటియు జిల్లా కార్యాలయంలో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ తాత్కాలిక ఉపశమనం మాత్రమే అన్నారు.శాశ్వత పరిష్కారం కావాలంటే సొంత గనులు కేటాయించాలని లేదా సెయిల్ లో విలీనం చేయాలన్నారు. ఈసరికి తొలగించిన సుమారు 400 మంది కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు.స్టీల్ ప్లాంట్ లోని ఆఫీసర్లకు పర్మనెంట్ ఉద్యోగులకు బకాయి ఉన్న మూడు నెలల జీతాలను చెల్లించాలన్నారు. స్టీల్ ప్లాంట్ క్వార్టర్ల విద్యుత్ ఛార్జీలను తగ్గించాలన్నారు.ఇదే డిమాండ్లతో ఉద్యమాలు నిర్వహిస్తున్న స్టీల్ ప్లాంట్ లోని సిఐటియు యూనియన్ నాయకులు జె.అయోధ్య రామ్ కు ఇచ్చిన షోకాజ్ నోటీసును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 14 న స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు రాష్ట్ర జెఎసి పిలుపు ఇచ్చిందన్నారు. అందులో భాగంగా విశాఖలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం 14న ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు. ముందుగా గాంధీ విగ్రహం వద్ద నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా గురజాడ అప్పారావు జంక్షన్ వరకు నిర్వహించి అక్కడ, మానవహారం నిర్వహిస్తామన్నారు.అదే రోజున నగరంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థల వద్ద నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి కుమార్, పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ కె.ఎం.కుమార్ మంగళం, సిఎఫ్ టియుఐ జిల్లా కార్యదర్శి కె.లక్ష్మి,ఎఐసిటియు జిల్లా కార్యదర్శి దేవా,ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.జె నాయుడు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి.మణి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే

- మత్స్యకార భరోసా వేగంగా అందించడానికి చర్యలు తీసుకోవాలి
- డీజిల్ సబ్సిడీ 9శాతం నుంచి 15శాతం పెంచడానికి ఆలోచించాలి
- వేట నిషేధ కాలంలో మత్స్యకార భృతికి రూ.246 కోట్లు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపిన వంశీకృష్ణ

విశాఖ దక్షిణం, పెన్ పవర్ మార్చి 06:అధ్యక్షా.. అంటూ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ తీరప్రాంత మత్స్యకార సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మత్స్యకార సమస్యలు, వారి డిమాండ్లను ప్రస్తావించారు.
గత వైసీపీ ప్రభుత్వం మత్స్యకారుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మత్స్యకారులకు అండగా నిలబడడంపై ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో గుజరాత్ తర్వాత ఆంధ్రప్రదేశ్లోని ఎక్కువ తీర ప్రాంతం ఉంది. సుమారు 974 కిలోమీటర్లు తీర ప్రాంతంలో మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారని సభ దృష్టి కి తీసుకుని వెళ్లారు. మత్స్య సంపద రవాణాలో కూడా ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. రాష్ట్రంలో ప్రత్యక్షంగా పరోక్షంగా 15 లక్షల మంది మత్స్య పరిశ్రమల ద్వారా ఉపాధి పొందుతున్నారనీ వివరించారు. విశాఖపట్నం జిల్లాలో 2500 బోట్లు ద్వారా 20వేల మంది మత్స్యకారులు జీవనం కొనసాగిస్తున్నారు. విశాఖ హార్బర్ లో ప్రత్యక్షంగా 6500, పరోక్షంగా 3,000 మంది వ్యాపారం చేస్తున్నారు. 650 మెకానైజ్డ్ బోట్లు, 200 మోటార్ బోట్లు ఉన్నాయి. వారందరికీ మేలు కలిగేలా మత్స్యకార భరోసా రు.10 వేల నుంచి రూ 20వేలకు పెంచడమే కాకుండా బడ్జెట్లో రూ.246 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మత్స్యశాఖ మంత్రికి వంశీకృష్ణ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. అయితే వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరుగుస్తారా రారో అని భయంతో వారి కుటుంబాలు బ్రతుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సముద్ర పేటలో ప్రమాదవశాత్తు మరణిస్తే ఏడులక్షలు ఎక్స్ గ్రేషియా అందిస్తున్నందుకు ధన్యవాదములు తెలిపారు. గత ప్రభుత్వంలో హార్బర్ లో 42 కోట్లు అగ్ని ప్రమాదానికి ఆహుతి అయితే పట్టించుకోలేదు, కూటమి ప్రభుత్వం రాగానే వారికి నష్టపరిహారం ఇవ్వడం జరిగిందని సభలో ప్రస్తావించారు. పవన్ కళ్యాణ్ కూడా తన సొంత నిధుల నుంచి బాధితులు ఒక్కొక్కరికి రూ 50 వేలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రూ .10 వేల నుంచి రు.20 వేలకు మత్స్యకార భరోసా వేగంగా అందించాలని, డిమాండ్ ఉందని అసెంబ్లీ ద్వారా మత్స్యశాఖ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. మత్స్యకారులకి అందిస్తున్న డీజిల్ సబ్సిడీ 9% నుంచి 15% పెంచాలనే మత్స్యకారుల డిమాండ్ ను ఆలోచన చేయాలని అసెంబ్లీ ద్వారా మంత్రిని కోరారు. అలాగే మత్స్యకారులు వేటకు వెళ్ళినప్పుడు అవసరమైన జిపిఎస్, వలలు సబ్సిడీ ద్వారా ఇవ్వాలని మత్స్యకార డిమాండ్ కూడా ఆలోచించాలని కోరారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో వేటకు వెళ్ళినప్పుడు బోట్లలో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాంటి సమయంలో బోట్లు మత్స్యకారులు వేరే బోట్ల ద్వారా బయటపడుతున్నారు కానీ తమ బోట్ ని మాత్రం అగ్ని ప్రమాదం నుంచి కాపాడు లేకపోతున్నారు. అయితే అగ్ని ప్రమాదానికి గురవుతున్న బోటు నష్టాన్ని మత్స్యకార శాఖ అధికారులను అడిగితే, సముద్రంలో జరిగిన ప్రమాదానికి మాకు సంబంధం లేదని చెబుతున్నారు. దీనివల్ల బోటు యజమాని 35 లక్షల వరకు నష్టం పోతున్నారని, ఇలాంటి ప్రమాదాలకు రాయితీ ఇవ్వాలని అసెంబ్లీలో వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు.

గౌరీ శంకర్ కస్టడీ మృతికి కారణమైన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

మానవ హక్కుల కమిషన్ కు విదసం పిర్యాదు

స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 6:విశాఖ సెంట్రల్ జైల్లో గత ఏడాది జులై లో జరిగిన ఉప్పాడ గౌరీ శంకర్ కస్టడీ మరణానికి బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసు నమోదు అరెస్టు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి కి విదసం పిర్యాదు చేసింది..
లక్ష్మీవారం విశాఖ పర్యటనలో ఉన్న కమీషన్ మెంబెర్ విజయ భారతి నీ విదసం నేతలు డాక్టర్ బూసి వెంకట రావు, జాజి ఓంకార్ ఆంధ్ర యూనివర్సిటీలో కలిసి ఈ మేరకు ఫిర్యాదు అందజేశారు .. కేసు వివరాలను కమీషన్ కు బూసి వెంకట రావు వివరిస్తూ సెంట్రల్ జైల్లో శిక్ష పడిన ఖైదీ ఉప్పాడ గౌరీ శంకర్ గత ఏడాది జులై 30 వ తేదీన జైల్లో అసహజ మరణం చెందాడని , ఈ కేసును ఆత్మ హత్య గా నమోదు చెసి న్యాయ బద్దం గా జరపాల్సిన న్యాయ విచారణ జరపకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారన్నారు,,దీనిపై జనవరి నెల్లో జాతీయ ఎస్సి కమీషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ కు విదసం చేసిన పిర్యాదు పై జైల్ల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వ జిత్ విచారణ జరిపి గౌరీ శంకర్ మృతికి కారణం అధికారుల బాధ్యతా రాహిత్యం గుర్తించారనీ ఆ నివేదికను అందజేశారు.. జైలు నిభందనలు ప్రకారం కొత్తగా శిక్ష ఖైదీ జైలు వాతావరణం కి అలవాటు పడే వరకూ క్వారంటైన్ లో ఉంచ కుండా బ్యారెక్స్ కి తరలించడం వల్లే ఖైదీ గౌరీ శంకర్ ఆత్మహత్య చేసుకున్నాడనీ దీనికి జైలర్ కుషా కుమార్,డిప్యూటీ జైలర్ వై సింహాచలం నాయడు, హెడ్ వార్డర్ డోలా వెంకట రమణ మూర్తి, వార్ధర్ వాణపల్లి వాసుదేవ రావు లు బాధ్యులు అని విచారణ అధికారి తేల్చారని వివరించారు..గౌరీ శంకర్ మృతికి కారకులు పై క్రిమినల్ కేసులు నమోదు చేసి జ్యుడీషియల్ విచారణ జరిపించాలని,గౌరీ శంకర్ తల్లి కి నష్ట పరిహారం చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు...
దేనిపై కమిషను సభ్యురాలు స్పందిస్తూ లాకప్ డెత్, కస్టోడియాల్ డెత్ జరిగితే 24 గంటల్లో మా కమీషన్ కు సమాచారం రావాలి, ఎందుకు రాలేదో ఆరా తీస్తా, అధికారులు నిర్లక్ష్యం అని నివేదికలో ఉంటే తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశిస్తాం అని, జిడిషియల్ విచారణ కు కూడా ఆదేశిస్తానని హామీ ఇచ్చినట్టు వెంకట రావు తెలిపారు..
ఈ కార్యక్రమంలో రవి సంతోష్ సత్యనారాయణ తదితరలు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల మరణాలపై అసెంబ్లీలో చర్చించాలి..

కురుపాం, పెన్ పవర్, మార్చి- 06,రాష్ట్రం లోని పాడేరు, పార్వతీపురం, సీతంపేట ఐ టి డి ఏ పరిధిలోని గిరిజన విద్యా సంస్థల్లో ప్రతి సంవత్సరం జరుగుతున్న గిరిజన విద్యార్థుల మరణాల పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో,కౌన్సిల్ లో చర్చించి గిరిజన విద్యార్థుల మరణాల నివారణ కు చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. అందులో భాగంగా ఏ ఎన్ ఎం లను నియమించాలని డిమాండ్ చేసారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసారు.
గిరిజన మంత్రి మొదటి సంతకం అమలు ఏ ఎన్ ఎం ల నియమాల పై గిరిజన ఎమ్మెల్యే లు మాట్లాడాలని రంజిత్ కుమార్ కోరారు. గిరిజన మంత్రి మొదటి సంతకం అమలు కు ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఆమోదం తెలపాలని కోరారు.

కార్పొరేటర్లు అంటే అంత చులకనా,,,!

పవన్ కళ్యాణ్ పేరు ఎత్తే కనీస అర్హత జగన్ కి లేదు,:జీవీఎంసీ జనసేన కార్పొరేటర్లు

స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 6:రాష్ట్రాన్ని ఐదేళు నాశనం చేసి...ఘోర పరాజయం పొందిన పులివెందుల ఎమ్మెల్యే వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి నోటికి వచ్చినట్టు మాట్లాడటం తగదు.
కార్పొరేటర్ అంటే అంత చులకన,,,,!పవన్ కళ్యాణ్ పేరు ఎత్తే అర్హత జగన్ కి లేదని, లక్ష కోట్లు అవినీతి చేయడం, చిన్నాన్నను చంపడం,దళితులను అవమానించిన వానికి సింహాసనం పై కూర్చోబెట్టడం,
మొదటిసారిగా ఎమ్మెల్యే పదవి అధిరోహించి నూటికి నూరు శాతం సీట్లు గెలుపొందిన పవన్ కళ్యాణ్ పై విమర్శలకు జగన్ తగదని జీవీఎంసీ జనసేన కార్పొరేటర్లు పీతల మూర్తి యాదవ్.బిశెట్టి వసంతలక్ష్మి.ధల్లి గోవిందరెడ్డి. ఉషశ్రీ.కందుల నాగరాజు. ఎద్దేవా చేశారు.
జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
జగన్ లా లక్ష కొట్లు అవినీతి చేయడం,,,చిన్నాన్న ను చంపడం,దళితులను అవమానించిన వాడికి సింహాసనం ఇవ్వడం పవన్ కళ్యాణ్ కు చేతకాదని,
మొదటి సారి ఎమ్మెల్యే గాగెలుపొంది 21 ఔట్ ఆఫ్ 21...శత శాతం సీట్లు గెలిచారన్నారు.
కూటమి అధికారంలోకి వచ్చినప్పటినుండి మారుమూల గ్రామాలకు రోడ్లు వేసాడని,పంచాయితీ లకు ఊపిరి పోశాడన్నారు.
అదే పంచాయితీ సొమ్ములు లేకుండా చేసిన పాపం జగన్ దేనని..సొంత తల్లి చెల్లి మీద కేసు పెట్టిన దుర్మార్గుడని అన్నారు. పవన్ కళ్యాణ్ కోసం జగన్ మాట్లాడటం బాధాకరం.అని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై జగన్ చేసిన వ్యాఖ్యలను ఉమ్మడిగా ఖండిస్తున్నాం అన్నరు.
జగన్,పవన్ కి... నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని,సనాతన ధర్మంలోని వ్యక్తిని..ఒక దీక్షావ్రతంలో నుండి...దీక్ష వస్త్రాలు ధరించిన వ్యక్తిని... దూషించడం నేరం మతపరమైనటువంటి గౌరవాలు కూడా ఉండకుండా పవన్ కళ్యాణ్ ని నోటికొచ్చినట్టు మాట్లాడడం సరికాదనీ ఘాటుగా హెచ్చరించారు.
ఇప్పటికైనా జగన్ బుద్ధి తెచ్చుకోకపోతే జనసైనికులు తడాఖా చూపిస్తారు జాగ్రత్త! ఈ నిరసన కార్యక్రమంలో జనసేన నాయకులు వీర మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

కష్టసమయంలోనే గుండె నిబ్బరం అవసరం

పిల్లి సత్యనారాయణ కుటుంబీకులను ఓదార్చిన ఎంపీపీ రమేష్

కొయ్యూరు, పెన్ పవర్ మార్చి 6:ఎటువంటి మనిషికైనా, ఇటువంటి కుటుంబానికైనా కష్టాలు తప్పవని, అటువంటి సమయంలోనే గుండె నిబ్బరం అవసరమని ఎంపీపీ బడుగు రమేష్ బాబు అభిప్రాయపడ్డారు. ఇటీవల మృతి చెందిన మండలంలోని రేవల్ల గ్రామానికి చెందిన పిల్లి సత్యనారాయణ కుటుంబాన్ని గురువారం సాయంత్రం ఎంపీపీ రమేష్ పరామర్శించారు. మృతుడు సత్యనారాయణ భార్య లక్ష్మి, కుమారులు వసంత్ కుమార్, శ్రీను లను ఎంపీపీ రమేష్ బాబు ఓదార్చే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం నుండి అందాల్సిన సామాజిక పెన్షన్ తదితర అర్హత కలిగిన ఎటువంటి సాయానికైనా తన వంతు కృషి చేస్తానని ఎంపీపీ రమేష్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగేంద్ర, బూరుగు కుశల, మాజీ సర్పంచ్ కొండపల్లి దేవుడు, టిడిపి నేత మట్టపర్తి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తిమార్గం అన్నింటికన్నా గొప్పది:-శ్రీధర్ స్వామీజీ

గాజువాక: పెన్ పవర్, మార్చి 06:ప్రతిఒక్కరూ భక్తి మార్గాన్ని ఎంచుకొని ఆధ్యాత్మిక సేవ వైపు అడుగులు వేయాలని అప్పుడే జీవితానికి సార్ధకత ఉంటుంది అని శ్రీ విద్యా మహామంత్ర సిద్ధులు శ్రీధర్ స్వామీజీ అన్నారు.పాత గాజువాకలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ రజతోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో స్వామీజీ పాల్గొని ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు.అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపైనా ఉంటాయన్నారు.నిత్యం అనేక ఒడిదుడుకులు,ఒత్తిళ్లతో సాగిపోయే జీవితంలో ప్రశాంతత అనేది దైవ భక్తి ద్వారానే లభిస్తుంది అని చెప్పారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పూసర్ల వెంకటేష్,కులుకూరి మంగరాజు,కేసారపు శ్రీను రమేష్,నంబూరి జగనాథరావు,కేసారపు సతీష్,కోట పెద వే%శీ%కటేశ్వరావు,ముత్యాల బాబి తదితరులు పాల్గొన్నారు

116 వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- స్ఫూర్తి,సమానత్వంతోనే సమాజాభివృద్ధి - మహిళా హక్కుల కై పోరాడుదాం
- సిఐటియు,ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ

స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 6: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రెండు రోజులు ముందుగా జీవీఎంసీ గాంధీ విగ్రహం నుండి ఆశీలమెట్ట, లలితా జ్యుయలర్స్,ఆర్టీసీ కాంప్లెక్స్ ,గురజాడ సెంటర్, సెంట్రల్ పార్క్ మీదుగా గాంధీ విగ్రహం వరకు ప్రదర్శన అనంతరం బహిరంగ సభ సీఐటీయూ,ఐద్వా,ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యం లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన వక్తలు మహిళా హక్కుల కోసం పోరాటం చేసిన ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిదాయకమైన రోజు మార్చి -8 అని అన్నారు. సమానత్వంతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని మహిళలు అవకాశాలు ఇస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నారు. వ్యవసాయం నుండి అంతరిక్షం వరకు సకల రంగాల్లోనూ స్త్రీలు సమున్నత స్థానాల్లో విశిష్ట కృషి చేస్తున్నారు. ఉత్పత్తి రంగాల్లో భాగస్వామ్యంతో పాటు సరైన అవకాశాలు ఇస్తేనే మహిళలు అభివృద్ధిని సాధిస్తారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. నేటికీ చట్టసభల్లో మహిళలకు సమచిత స్థానం పాలకులు ఇవ్వడం లేదు. మను స్మృతిని తలకెత్తుకుంటున్న మత శక్తుల రాజ్యంలో మహిళ సమానత్వ పురోగతి అగమ్యగోచరం గానే వుంది. స్త్రీని సరుకు గా చూసే కార్పొరేట్ శక్తుల పెత్తనం మరోవైపు విజృంభిస్తుంది. మహిళల మీద రోజు రోజుకు హింస, వేధింపులు పెరుగుతున్నాయి. మహిళలు పని ప్రదేశంలో లైంగిక వేధింపులు మరియు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. మహిళలకు పని ప్రదేశాలలో భద్రత లేకపోవడం, వివక్షతకు గురవడం నిత్యకృత్యం అయిపోయాయి. మారిన ఆర్థిక పరిస్థితుల్లో మహిళలు పనిచేయకపోతే కుటుంబం గడవలేని పరిస్థితి ఏర్పడింది. సమాజంలో పెరిగి పోయిన మద్యం, మత్తు పదార్థాలు, గంజాయి, డ్రగ్స్ వాటి వల్ల మహిళల మీద రోజు రోజుకి హింస పెరుగుతుందన్నారు. మద్యాన్ని అరికట్టాల్సిన ప్రభుత్వాలు దాన్ని ఆదాయ వనరుగా చూడటం, అదనంగా మద్యం షాపులకు లైసెన్సులు ఇవ్వడం దుర్మార్గం అన్నారు. పరిశ్రమలలో, వివిధ ప్రభుత్వ సంస్థలలో మహిళల చేత పనిచేయించుకుంటూ వారికి కనీస వేతనాలు అమలు చేయకుండా గౌరవ వేతనం పేరుతో శ్రమ దోపిడీ చేస్తున్నారు. వీరికి కనీస వేతనాలు ఉద్యోగ భద్రత అమలు చేయాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా వీరి జీతభత్యాలు పెంచాలి. మహిళలను వ్యాపార వస్తువుగా చిత్రీకరించే సినిమాలను, వ్యాపార ప్రకటనలను నిషేధించాలి. మహిళా హక్కులే మానవ హక్కుల కింద చూడాలి. మహిళలను ఓటు బ్యాంక్ గా చూడకుండా వారినీ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో సమాన అవకాశాలు ఇచ్చి అభివృద్ధి చేయాలన్నారు. స్కీం వర్కర్స్ అయిన అంగన్వాడీ, ఆశా,ఆర్పి,హాస్పిటల్ , షాప్స్ లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు కనీసవేతనం 26,000రూ చెల్లించాలని, ఉద్యోగభద్రత కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కుమార్, సీతాలక్ష్మి వెంకటరెడ్డి, అప్పలరాజు,ఐద్వా అధ్యక్ష, కార్యదర్శులు బి. పద్మ, వై. సత్యవతి,ప్రధాన కార్యదర్శి కె. సంతోష్.వరలక్ష్మి,మణి, ప్రభావతి,లీలావతి,బొట్టా. ఈశ్వరమ్మ,కె.కుమారి, మున్సిపల్ నాయకులు నూకరాజు,రాజు, సుబ్బారావు,వెంకట రావు, ఆర్ పి యూనియన్ నాయకులు ఘాన్సీ,మల్లీశ్వరి, అంగన్వాడీ యూనియన్ నాయకులు వెంకట లక్ష్మి,నూకరత్నం,కృపా,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ర్యాలీ

ఐసిడిఎస్ సిడిపిఓ ఏ.లక్ష్మీదేవి

గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 6: మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని ఉన్నత అధికారుల సూచనల మేరకు గూడెం కొత్తవీధి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓ ఏ. లక్ష్మీదేవి ఆధ్వర్యంలో కిశోర బాలికలకు విద్య యొక్క ప్రాధాన్యతను గురించి వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య ద్వారా పొందే ఉద్యోగ అవకాశాలను గురించి వివరించటం జరిగింది. విద్యను అభ్యసించడం వలన ఎన్నో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని,భవిష్యత్తులో స్థిరపడటానికి విద్య తప్పనిసరి అని ఆమె కిశోర బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రామలక్ష్మి,డి. మోహిని,డి. వలసమ్మ, డి. కృష్ణ కుమారి, అంగన్వాడీ సిబ్బంది, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా (దృష్ ప్రభావం చెడు ప్రభావం)పై కాళజాతర అవగాహన సధస్సు

పాడేరు,పెన్ పవర్ మార్చి 06. అల్లూరి జిల్లాలో నవోదయం 2.0 కార్యక్రమం లో పాడేరు మండలం అల్లివరం,జోడీ మామిడి, కండ్రిగిపాడు,గ్రామంలో గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామస్తులుకు(దృష్ ప్రభావం చెడు ప్రభావం)పై కాళజాతర ధ్వారా నాటుసారా వ్యతిరేక అవగాహన కలిగించారు

నాటుసారా తయారీ చేసిన అమ్మిన ఆంధ్రప్రదేశ్ ప్రొహిబీసన్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ నాటుసారా రహితంగా తయారు చేసేందుకు ప్రారంభించిన నవోదయం 2.0 కార్యక్రమాన్ని అందరూ సహకరించాలని పత్రిక ప్రకటన లో తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రొహిబీసన్ ఎక్స్జేంజ్ ఇన్స్పెక్టర్ టి.వి.వి.ఎస్.న్. ఆచారి పాడేరు సబ్ ఇన్స్పెక్టర్ కే.హనుమంతు వారి సిబ్బంది గ్రామ సర్పంచ్ లు గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు భారీగా ఈ సందస్సులో పాల్గొన్నారు

గిరిజన ఆవాసాల్లో బస చేయడానికి ప్రతిపాదనలు

జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు,పెన్ పవర్ మార్చి 06. అల్లూరి జిల్లా పర్యాటకులు గిరిజన ఆవాసాల్లో బస చేయడానికి (హోమ్ స్టే) ప్రతిపాదనలు సిద్ధం ఈ నెల 15వ తేదీలోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు.గురువారం తాహశీల్దారులు,ఎంపి.డి ఓలు,పర్యాటక శాఖ,అటవీ శాఖ అధికారులతో పర్యాటక అభివృద్ధిలో భాగంగా గిరిజన ప్రాంతాలలో పర్యాటకులు హోమ్ స్టే ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాలు,గ్రామైఖ్య సంఘాల ఆధ్వర్యంలో హోమ్ స్టేలు ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. హోమ్ స్టేల ద్వారా గిరిజనులకు ఆర్థికంగా ఆదాయం పొందుతారన్నారు. సామాజిక అభివృద్ధి,ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయాన్నారు. రంపచోడవరం డివిజన్లలో గుడిసె,మారేడుమిల్లి,అరకు వ్యాలీ,మండలం పెదలబుడు, చొంపి,మాడగడ గ్రామాల్లో హోమ్ స్టేలు ఏర్పాటు చేయడానికి పరిశీలించాలన్నారు. చింతూరు డివిజన్లో గిరిశిఖర గ్రామాలను గుర్తించాలన్నారు.

చింతపల్లి మండలంలో తాజంగి,లంబసింగి గ్రామాలను పరిశీలించాలని ఎంపిడిఓను ఆదేశించారు. టూరిజం ప్రాంతాలలో స్వచ్ఛాంధ్రా కింద సామాజిక మరుగుదొడ్లు నిర్మించడానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. షెడ్యూలు ఏరియాలోని పర్యాటక ప్రాంతాలు కలుషితం కాకుండా ఏప్రిల్ నుండి ప్లాస్టిక్ను నిషేధిస్తామన్నారు. ప్లాస్టిక్ బాటిల్స్ ను అనుమతించ మన్నారు. ప్లాస్టిక్ నిషేదం పై చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామన్నారు. సచివాలయం సిబ్బంది,పంచాయతీ సిబ్బంది తనిఖీలు చేసి ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం పి.ఓ. కె.సింహచలం (పర్చువల్) డిఆర్.డి.ఏ.పిడి వి.మురళి, సిపి.ఓ.ఎస్.ఎస్.ఆర్. కె.పట్నాయక్,డి.టి.ఓ దాసు, అరకు వ్యాలీ మ్యూజియం క్యూరేటర్ మురళి,22 మండలాల ఎంపిడిఓలు, తాహశీల్దారులు,ఇ.ఓ.పి.ఆర్ డిలు, ఎపి.ఎఫ్.డిసి,అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ చర్చిల అనుమతులపై విచారణ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి.

జాతీయ కార్యవర్గ సభ్యులు
ఆదివాసీ గిరిజన సంఘం
పి.అప్పల నరస

పాడేరు,పెన్ పవర్ మార్చి 06. 26.జిల్లా మెమో (నెం.2712164 /సిపిఆర్ అండ్ ఆర్/ డి8/ 2024. తేది. 10.02.2025) పైన పేర్కొన్న మెమో ద్వారా రాష్ట్రంలో 26 జిల్లాల పరిధిలోని అన్ని పంచాయతీలలో ఉన్న క్రైస్తవచర్చిలకు అనుమతులున్నవీ లేనివి సమగ్ర విచారణ జరిపి, అనుమతులు లేని ప్రార్థనా మందిరాలపై చట్టపరమైనచర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇది క్రైస్తవుల పట్ల మత వివక్షతను పాటించడమే.

రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో ఎంత చిన్న గ్రామం అయినప్పటికీ అన్ని విశ్వా సాలున్న ప్రజలు - సంస్థలు దేవాలయాలు మసీదులు, చర్చిలు ఇతర ప్రార్థనా మందిరాలు స్తోమతను బట్టి నిర్మించుకుంటుంటారు. దీనికి ఏ ఒక్క మతంతో సంబంధం లేదు.అన్ని మతాలలో ఇటువంటి ప్రక్రియ సాధారణంగా జరుగుతుంది. చాలావాటికి అనుమతులుండవు.వీటికి ప్రత్యేకంగా అనుమతులు తీసుకోరు.ఇప్పుడు అనుమతులు లేవు అనేసాకుతో చర్చిలపై మాత్రమే చర్యలు తీసుకోవాలనుకోవడం ఒక మతంపై కక్షసాధింపు అవుతుంది.ఇది ప్రజలమధ్య అనైక్యత విద్వేషాలను సృష్టిస్తుంది.క్రైస్తవ చర్చిలపైన మాత్రమే సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోమని ఉత్తర్వులివ్వడం రాజ్యాంగస్ఫూర్తిని దెబ్బతీస్తుంది.ప్రత్యేకంగా ఒక మతాన్ని లక్ష్యం చేసుకొని ఇచ్చిన ఈ ఉత్తర్వులను వెంటనేఉపసంహరించుకోవాలని కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటకోత్సవాలు

- ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా నాటకోత్సవాలు
- వేదిక కానున్న మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్కు వేముల పల్లి కళాక్షేత్రం

విశాఖ ఉత్తరం, పెన్ పవర్, మార్చి 06 : పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్,కె.వి. మెమోరియల్ ఆర్ట్స్ సారథ్యం లో కీర్తిశేషులు డి.సిహెచ్. తిరుపతి రాజు 25వ సంస్మరణదినం, ప్రపంచ రంగస్థల దినోత్సవం పురస్కరించుకొని మార్చి 14,15,16 తేదీలలో రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటకోత్సవాలు విశాఖ మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్క్ వేములపల్లి కళాక్షేత్రం వే దిక గా ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుం డి నిర్వహించనున్నట్లు కె.వి.మెమోరియల్ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చౌదరి అప్పారావు, పి.శివప్రసాద్ విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్వర్గీయ సనపల సూర్యనారాయణ శ్రీమతి అన్నపూర్ణమ్మ పేరున నిర్వహించే ఈ స్మారక నాటకోత్సవాలు విశాఖ పట్నం పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కె.వి.మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ సం యుక్త సారథ్యంలో జరగనున్నట్లు తెలిపారు. నాటక ఉత్సవాల సందర్భంగా ప్రముఖ రంగ స్థల నాటక కళాకారులు పల్లా చంద్రమౌళి, కొ రిటాల ప్రభాకర రావు సనపల బంగార్రాజు, పి. టి. మాధవ్ లకు అభినందన సన్మాన కార్యక్ర మం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి ఆహ్వాన నాటకోత్సవాలు పురస్కరించు కొని మొదటి రోజు మార్చి 14వ తేదీ శుక్రవారం అభినయ ఆర్ట్స్, గుంటూరు వారిచే "ఇంద్రప్ర స్థం" నాటిక ప్రదర్శన ఉంటుందన్నారు. తదుప రి 7:25 లకు మద్దుకూరి ఆర్ట్స్, చిలకలూరిపేట వారిచే "మా ఇంట్లో మహాభారతం" నాటిక ప్రదర్శన ఉంటుందని తెలిపారు.8:40 లకు శ్రీసాయి ఆర్ట్స్, కొలకలూరు వారిచే "జనరల్ బోగీలు" నాటిక ప్రదర్శన ఉంటుందని తెలిపా రు. రెండో రోజు 15వ తేదీ శనివారం సాయంత్రం 6:15 లకు పండు క్రియేషన్స్, ఒంగోలు వారిచే "పక్కింటి మొగుడు" నాటిక ప్రదర్శన ఉంటుం దన్నారు. రాత్రి 7:25 లకు కళాభిమాని, కళాపో షకులు పల్లా చంద్రమౌళి,నటుడు, రచయిత, దర్శకుడు కొరిటాల ప్రభాకర రావు ఆత్మీయ అభినందన విశిష్ఠ పురస్కారం ప్రదాన కార్యక్ర మం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాత్రి 8:15 లకు జాస్మిన్ ఆర్ట్స్, కల్చరల్ ఈవెంట్స్ విశాఖ వారిచే "సంకల్పం" నాటిక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. మూడో రోజు 16న ఆదివారం సాయంత్రం 6కు సభాకార్యక్రమం సభాధ్యక్షులు చౌదరి అప్పారావు సారథ్యంలో పోర్టు పెన్షనర్స్ అసోసియేషన్ చైర్మన్ సనపల బంగార్రాజు కు,ప్రముఖ న్యాయవాది, సాహితీవే త్త, నటులు, రచయిత, దర్శకులు పి.టి.మాధవ్ కు ఆత్మీయ అభినందన విశిష్ఠ పురస్కార సన్మానం ఉంటుందన్నారు.ఆరోజు రాత్రి 7:25 లకు శ్రీ సాయి కళానికేతన్ వెల్ఫేర్ సొసైటీ, విశాఖ వారిచే "భక్త ప్రహ్లాద " (పద్య నాటకం) ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ రాష్ట్ర స్థాయి నాటకోత్సవాలకు సనపల సత్యనారాయణ, వావిలపర్ల భానంగారుణ దంపతులు సనపల వెంకటలక్ష్మి లేటు లక్ష్మి నరసింహం, సనపల శ్రీనివాసం సనపల వరదరాజు,చౌదరి రమేష్ సుబ్బారావు ఎన్.సోమరాజు,మూల వెంకట రావు,పురుషోత్తం రెడ్డి దంపతులు నాటక ఉత్సవాలకు సహకారం అందిస్తున్నారని తెలిపా రు. నిర్వహణ బాధ్యతలు చౌదరి అప్పారావు,అన్నెపు నారాయణ రావు,ఈటి రాంబాబు అందిస్తున్నారని తెలిపారు.

త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

- కే.జీ.హెచ్.అడ్మినిస్ట్రేటర్ బి.వి రమణ

విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 05 : ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయినిగా సేవలందిస్తున్న కింగ్ జార్జ్ ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలం లో మెరుగైన వైద్య సేవలతో పాటు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేం దుకు కూడా పటిష్ట చర్యలు చేపడుతున్నమని, ఆసుపత్రి ఆవరణతో పాటు అన్ని వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని ఆసుపత్రి అడ్మినిస్ట్రే టర్, డిప్యూటీ కలెక్టర్ బివి రమణ అన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం ఆస్పత్రిలోని క్యాజువాలిటీ, ధోబి వార్డ్తో ,పాటు ట్రమా యూనిట్ పలు విభాగాలను సందర్శించా రు. ఈ సందర్భంగా ఆయన ఆయా వార్డుల్లోని రోగులు, వారి సహాయకులకు అందుతున్న సేవ లతోపాటు ఇతర మౌలిక సదుపాలకు సంబం ధించిన అంశాలపై తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవ రణలోని అన్ని ప్రాంతాల్లో ఎక్కడ ఏటువంటి అపారిశుద్ధ్య వాతావరణం లేకుండా తక్షణమే తగు చర్యలు చేపట్టాలన్నారు. ఓపి,క్యాజువా లిటీ విభాగంతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా రోగులకు వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీ టికి ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయిలో సదుపా యాలు కల్పించాలన్నారు. తాగునీటి సరఫరా ఇతర అవసరానికి అవసరమైన నీటిని కూడా అందించేందుకు చర్యలు చేపట్టాలని సంబందించిన విభాగా అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చీఫ్ డైటీషియన్ రమణ మూర్తితో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక శోభను అలంకరించుకున్న ఎం వి వి అండ్ ఎం కె పార్క్

గాజువాక :పెన్ పవర్ ,మార్చి 06: పారిశ్రామిక ప్రాంతం వడ్లపూడి ఫకీత్య కియా రోడ్డు రోడ్ ఎంవివి అండ్ ఎం కే పార్క్ లో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయమునకు ప్రారంభోత్సవానికి ముస్తాబయింది. వేద పండితులు నడుమ స్వామివారి విగ్రహాలను ఎంవివి అండ్ ఎంకే పార్క్ ఆఫీసు నుండి ఊరేగింపుగా వడ్లపూడి రోడ్డు నుండి పార్క్ ఆవరణలో ఉన్న ఆలయానికి తీసుకురావడం పలువురును ఆకట్టుకుంది.అధిక సంఖ్యలో అపార్ట్మెంట్ వాసులు ఊరేగింపుగా వెళ్లి స్వామివారి విగ్రహాలను తీసుకురావడం పలువులను ఆకట్టుకుంది. ఊరేగింపులో కోలాటం, భజనలు , పలు సంస్కృతి కార్యక్రమాలు నడుమ అత్యంత వైభవంగా స్వామివారిని ఊరేగిస్తూ అపార్ట్మెంట్ ఆలయ ప్రాంగణంలోకి తీసుకురావడం అందరిని ఆనంద భరితులను చేసింది. హోమాలు , యజ్ఞంలో వేద పండితులు మంత్రాచరణతో మారు మోగింది .

:సెల్ టవర్లను వినియోగించుకోవాలి..

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్...

కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 6 :జిల్లాలో జియో, బిఎస్ఎన్ఎల్ ఏర్పాటుచేయబోయే సెల్ టవర్లను వినియోగించుకోవాలని, ఇందుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జియో, బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ల ఏర్పాటుపై ఎంపీడీఓలు, సంబంధిత అధికారులతో కలెక్టర్ గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సెల్ టవర్ మంజూరైనప్పటికీ, వేయడానికి వీలుకాని పక్షంలో దానికి బదులుగా వేరే ప్రాంతాన్ని గుర్తించాలని అన్నారు. అదేవిధంగా సిగ్నల్ వ్యవస్థ లేని టవర్లను కూడా వేరే ప్రాంతానికి మార్పుకునేందుకు వీలుందని కలెక్టర్ తెలిపారు. కావున కొత్తగా సెల్ టవర్లు అవసరమైన ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదించాలని కోరారు. అయితే ప్రతిపాదన చేసే ప్రాంతాలకు టవరుకు సంబంధించిన మెటీరియల్ తీసుకువెళ్లేలా రహదారి సౌకర్యం ఉండాలని అన్నారు. ఒకవేళ రహదారి సౌకర్యం లేకపోతే ఉపాధిహామీ కింద వాటిని మంజూరుచేస్తామని చెప్పారు. అదేవిధంగా అటవీ ప్రాంతంలో అనుమతులను మంజూరు చేయవలసివస్తే ప్రభుత్వంతో మాట్లాడతామని అన్నారు. ప్రస్తుతం అన్ని పనులు ఇంటర్ నెట్ , ఫోన్ తో ముడిపడి ఉన్నాయని, ఇటువంటి తరుణంలో సెల్ టవర్లను తప్పకుండా ఉపయోగించు కోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్రరావు, జిల్లా అటవీ శాఖాధికారి జి.ఎ.పి.ప్రసూన, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, సాలూరు, కొమరాడ, గుమ్మలక్ష్మీపురం ఎంపీడీఓలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి యధావిధిగా మీకోసం

జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్

పాడేరు,పెన్ పవర్ మార్చ్ 06. అల్లూరి జిల్లా నేటి నుండి ప్రతి శుక్రువారం పాడేరు ఐ.టీ.డీ.ఏ సమావేశ మందిరంలో యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు.జిల్లా అధికారులందరూ మీ కోసం కార్యక్రమానికి శకలంలో హాజరు కావాలని పేర్కొన్నారు.ఇటీవల శాసనమండలి సభ్యుల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ప్రతి శుక్రవారం జరిగే మీకోసం కార్యక్రమం రద్దయిన విషయం విధితమే.శాసనమండలి సభ్యుల ఎన్నిక పూర్తయి ఫలితాలు ప్రకటించినందున ఎన్నికల ప్రవర్తన నియమావళిని రద్దుచేస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది.ఇకనుండి యధావిధిగా ప్రతి శుక్రవారం మీకోసం కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఫిర్యాదుదారులు గమనించి ఈ శుక్రవారం మీకోసం కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులు అందజేయవచ్చని కలెక్టర్ వివరించారు.

దేవాలయ స్థలాన్ని భూ కబ్జా ...!

దొడ్డవరంలో అక్రమ నిర్మాణం పై తాసిల్దార్ కు ఫిర్యాదు

ఆదివాసి జేఏసీ జిల్లా కమిటీ సభ్యులు" అశోక్ లాల్"

కొయ్యూరు, పెన్ పవర్ మార్చి 6 :మండలంలో మర్రివాడ పంచాయతీ దొడ్డవరం గ్రామంలో రామాలయాన్ని ఆనుకొని దేవుడు స్థలాన్ని కబ్జా చేసి గ్రామస్తులు నడిచేందుకు రహదారి లేకుండా శాశ్వత నివాసంకోసం నిర్మాణంపు పిల్లర్స్ తీయుస్తున్న గిరిజనేతరుడపై తాసిల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆదివాసి జేఏసీ జిల్లా కమిటీ సభ్యులు అశోక్ లాల్ తెలిపారు. గురువారం దొడ్డవరం గ్రామస్తులతో కలసి తాసిల్దార్ ఎస్ కె వి ప్రసాద్ కు గిరిజనేతరుడు అక్రమ నిర్మాణం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అశోక్ లాల్ మాట్లాడుతూ... గ్రామస్తులు అందరికీ ఉపయోగపడే స్థలాన్ని కబ్జా చేసి దొడ్డవరం గ్రామంలో గిరిజనేతరుడైన తంటేపు రెడ్డి వీర్రాజు అనే వ్యక్తి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. ఇటువంటి నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తిపై చర్యలు చేపట్టాలని తాసిల్దార్ ను కోరినట్లు తెలిపారు. అయితే ఈ ఘటనపై వీఆర్వో ద్వారా విచారణ చేయిస్తానని తాసిల్దార్ ఎస్ కె వి ప్రసాద్ తెలిపారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాకూరి లక్ష్మి జనుమూరి శ్రీను మడపల వెంకటేష్ వంజరి సంకురమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో చేసిన ప్రకటన ప్రకారం

ఎం.ఎస్.ఎం.ఈ.ల రుణాల కోసం 'కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్ మోడల్'

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్
- డిజిటల్ %ద% ధృవీకరించదగిన డేటా ద్వారా ఎం ఎస్.ఎం.ఈ.లకు రుణ మదింపును స్వయంచా లితం చేయనున్న కొత్త విధానం

స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 6 :కేంద్ర ఆర్థిక %ద% కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్, 'సూక్ష్మ, చిన్న %ద% మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈలు) కోసం ఆన్‌లైన్ డేటాబేస్ ఆధారిత 'కొత్త క్రెడిట్ అసెస్ మెంట్ మోడల్'ను ప్రారంభించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎస్‌బీలు), ఎం.ఎస్.ఎం.ఈ లకు రుణాలు మంజూరు చేసేందుకు థర్డ్ పార్టీ మదింపుపై ఆధారపడకుండా,అంతర్గత మ దింపు సామర్థ్యాన్ని పెంచుకుంటాయని 2024– 25 కేంద్ర బడ్జెట్‌లో సీతారామన్ ప్రకటించారు. ఎంఎస్ఎంఈల ఆన్‌లైన్ డేటాబేస్ స్కోరింగ్ ఆధారంగా, ప్రభుత్వ రంగ బ్యాంకులు 'కొత్త క్రెడి ట్ అసెస్‌మెంట్ మోడల్'ను అభివృద్ధి చేశాయి. విశాఖపట్నంలో జరిగిన బడ్జెట్–అ నంతర ము ఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి సీతారామన్, 'కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్‌మోడల్'ను ఆవిష్కరించారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మం త్రి పంకజ్ చౌదరి కూడా ఈ కార్యక్రమంలోపాల్గొ న్నారు.ఈ 'కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్ మోడల్', వ్యవస్థలో అందుబాటులో ఉన్న డిజిటలీకరిం చిన %ద% ధృవీకరించదగిన సమాచారాన్ని ఉప యోగించుకుంటుంది. ఇప్పటికే ఉన్న %ద% కొత్త ఎంఎస్ఎంఈ రుణగ్రహీతల విషయంలో అన్ని రుణ దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవడంతో పాటు, నమూనా-ఆధారిత మదింపు ఆంచనా ను ఉపయోగించి ఎంఎస్ఎంఈలకు రుణ అంచ నాలను స్వయంచాలితం చేస్తుంది.ఈ విధానం లో, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ను ఉపయోగించి పేరు, పాన్ ప్రామాణీకరణబీ వన్-టైమ్ పాస్‌వర్డ్ ద్వారా మొబైల్ %ద% ఇ-మెయి ల్ ధృవీకరణబీ సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా జీఎస్టీ డేటా అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్‌బీ ఖాతా అగ్రిగేటర్ల ద్వారా బ్యాంక్ స్టేట్‌మెంట్ విశ్లేషణ ఆ దాయ పన్ను రిటర్న్ అప్‌లోడ్ %ద% ధృవీకరణబీ సి. ఐ.సీలను ఉపయోగించి ఏపీఐ–ఆధారిత వాణి జ్య %ద% వినియోగదారుల బ్యూరో సమాచారాన్ని పొందడం, తగిన శ్రద్ధ వహించడంబీ మోసాన్ని గుర్తించడం, ఏపీఐల ద్వారా తనిఖీలు చేయడం వంటివి ఈ చర్యల్లో ఉంటాయి.ఈ నమూనాతో, ఎంఎస్ఎంఈలు ఎక్కడి నుంచైనా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించవచ్చు. దీనివల్ల కాగి తపు పని %ద% శాఖల భౌతిక సందర్శనల అవస రం ఉండదు. డిజిటల్ మాధ్యమం ద్వారా తక్ష ణ సూత్రప్రాయ ఆమోదం, రుణ ప్రతిపాదనల ను సజావుగా ప్రాసెస్ చేయడం, సరళమైన ఎండ్–టు–ఎండ్ ప్రక్రియ, కార్యాచరణ %ద% సేవల సమయం తగ్గడం, సమాచార ఆధారిత నిష్పా క్షిక రుణ నిర్ణయాలు సాధ్యమవుతాయి. 'సూక్ష్మ %ద% చిన్న పరిశ్రమల కోసం క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ (ట్రస్ట్ కింద' మంజూరు చేసే రుణాలకు ఎటువం టి పూచీకత్తు అందించాల్సిన అవసరం లేదు. ఆస్తి లేదా టర్నోవర్ ప్రమాణాల ఆధారంగా రు ణ అర్హతను నిర్ణయించే సాంప్రదాయ మదింపు తో పోలిస్తే, ఆన్‌లైన్ డేటాబేస్ ఆధారిత కొత్త నమూనా ఎంఎస్ఎంఈల కోసం రుణ మదింపు విధానాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు. అధికారిక అకౌంటింగ్ వ్యవస్థ లేని సూక్ష్మ, చిన్న %ద% మధ్య తరహా సంస్థలకు కూడా ఇది ఉపయోగకరంగా ఉంటుంది.

మహిళా దినోత్సవ వేడుకకు పనులు సిద్ధం చేస్తున్న కొత్తవలస గ్రామ ప్రజలు.

గుమ్మలక్ష్మీపురం మర్చి 06, పెన్ పవర్.దుద్దుఖల్లు పంచాయితీ కొత్తవలస గ్రామంలో, ఎస్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామ మహిళల సహకారంతో మార్చి 8 /03/25 న జరిగే మహిళా దినోత్సవ వేడుకలను కొన్ని కారణాలు వలన నేడు జరుపు కునే సందర్భంగా గురువారం నాడు గ్రామం చుట్టూ పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి పిచ్చి మొక్కలు తీయడం జరిగింది.

అంతేకాకుండా ఈ రోజు నిర్వహించే ఆదివాసి మహిళా దినోత్సవ వేడుక కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ సొసైటీ గ్రూప్ సభ్యులు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

దంత వైద్యాన్ని సామాన్యులకు

చేరువ చేయాలి

వీ డెంటల్ లో ఘనంగా దంత వైద్యుల దినోత్స వం

విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 5. :ఆధునిక దంత వైద్యాన్ని అందరికీ అందుబాటు లోకి తీసుకురావాలని ఇండియన్ డెంటల్ అసో సియేషన్ గ్రేటర్ విశాఖ కన్వీనర్, సీనియర్ ఓ రల్ సర్జన్ అండ్ ఇంప్లాంటోలజిస్ట్ డాక్టర్ పి.అనీ ల్ అన్నారు. గురువారం శంకరమఠం రోడ్ లో ఉన్న వీ డెంటల్ హాస్పిటల్ లో దంత వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డాక్టర్ అనిల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దంత వైద్య రంగంలో ఎప్పటికప్పుడు వస్తున్న ఆధునిక చికిత్స విధానాల పట్ల అవగాహన పెంచుకుం టూ నొప్పిలేని వైద్యాన్ని అందించినప్పుడు వై ద్యులు రోగుల మనసును గెలుస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో నోటి ఆరోగ్యం పట్ల అవగా హన కల్పించడంలో దంత వైద్యుల పాత్ర కీలకమైనది అన్నారు.

ఈ సందర్భంగా వీ డెంటల్ ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్ అనిల్ ను ఘనంగా సత్కరించా రు. ఈ కార్యక్రమంలో హెడ్ డాక్టర్ ఇంటి శ్రీవి ద్య, డాక్టర్ ఎస్. శౌర్య, వి డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్ కె.ఎం. కె. రమేష్, అడ్మిన్ మేనేజర్ సి. హెచ్ పార్వతి, కె. మేరీ, కె.తులసి, రాజ్యలక్ష్మి, లిఖిత్ తదితరులు పాల్గొన్నారు

మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభను నిరూపిస్తున్నారు

- రాష్ట్ర యువశక్తి అవార్డు గ్రహీత నందవరపు సోములు

గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 6 : మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, జనతా కాలనీ మహిళా సేవా సంఘం సభ్యులు ప్రతిభను చాటుతున్నారని సంఘం గౌరవ అధ్యక్షులు రాష్ట్ర యువశక్తి అవార్డు గ్రహీత నందవరపు సోములు అన్నారు. గ్రేటర్ విశాఖ, 92వ వార్డు, జనతా కాలనీలో జనతా మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు అంతర్జాతీయ మహిళ వారోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా జనతా కాలనీలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంఘం గౌరవ అధ్యక్షులు నందవరపు సోములు ప్రసంగిస్తూ

రెండు దశాబ్దాలకు పైగా జనతా మహిళా సేవా సంఘం జనతా కాలనీ అభివృద్ధికి ఎంతో కృషి చేసి, సుమారు రెండు కోట్ల రూపాయలు విలువైన అభివృద్ధి పనులు ఈ కాలనీలో సాధించి వారి ప్రతిభను చాటుకున్నారని అన్నారు. అధ్యక్షులు ఎం విమల ప్రసంగిస్తూ కాలనీలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కాకుండా సామాజిక బాధ్యతలు స్వీకరించి గ్రామంలో సామాజిక చైతన్య కార్యక్రమాలు అయిన మొక్కల నాటే కార్యక్రమం, మొక్కల పంపిణీ కార్యక్రమం, జల సొరక్షణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య శిబిరాలు, మహిళల స్వయం ఉపాధికై అవగాహన కార్యక్రమాలు, శ్రమదాన కార్యక్రమాలు మొదలగునవి కాలనీలో మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించి పరిసర గ్రామాల్లో జనతా మహిళా సేవా సంఘం మంచి గుర్తింపును తీసుకువడం జరిగిందని అన్నారు. అనంతరం కాలనీ పురోభివృద్ధికి విశేష సేవలను అందించిన బలివాడ రమాకుమారి, సింహాలక్ష్మీలను జనతా మహిళా సేవా సంఘం సభ్యులు ఘనంగా సత్కరించడం

జరిగింది..

ఈ సమావేశంలో బొజ్జ వెంకటలక్ష్మి, దాసరి శివలక్ష్మి, సత్యవతి, అరుణకుమారి, జ్యోతిప్రద, మహిళా మండలి నాయకులు వీరు చేసిన సేవలు పై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జనతా మహిళా సేవా సంఘం సభ్యులు, డ్వాక్రా గ్రూపు లీడర్లు, కాలనీవాసులు పాల్గొన్నారు.

బెహరా హాస్పిటల్లో బ్రెస్ట్ క్యాన్సర్ పై ఉచిత అవగాహన సదస్సు

గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 6 : మహిళా దినోత్సవం సందర్భంగా బెహరా ఆసుపత్రిలో మార్చి 8 వ తేదిన మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ పై ఉచిత అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నామని బెహరా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. బెహరా రవితేజ తెలియజేసారు. బెహరా ఆసుపత్రి ఎండి మరియు కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డా.ప్రావీణ్య ఆధ్వర్యంలో ఈ ఉచిత అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుందని, కావున సంబంధిత మహిళలు సద్వినియోగపరచుకోగలరని పూర్తి వివరాలకు 7094529994, 7094529995 నంబర్లను సంప్రదించవచ్చని డా. రవితేజ విజ్ఞప్తి చేశారు.

సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు పంపిణీ ప్రారంభం

మొదటిరోజు 78 దరఖాస్తులు పంపిణీ

పాడేరు,పెన్ పవర్ మార్చి 06. అల్లూరి జిల్లా ఐ.టి.డి.ఏ ఆధ్వర్యంలో పట్టభద్రులైన గిరిజన నిరుద్యోగ గిరిజన యువతకు అందిస్తున్న ఉచిత సివిల్స్ శిక్షణకు దరఖాస్తుల పంపిణీ ఐ.టి.డి.ఏ కార్యాలయంలో గురువారం ప్రారంభించారు.ఐ.టి.డి.ఏ సహాయ ప్రాజెక్టు అధికారి
వి.ఎస్.ప్రభాకర రావు,గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని, పరిపాలనాధికారి ఎం.హేమలత మీదగా 78 మంది కి చేతుల దరఖాస్తులను అందజేసారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 13వ తేదీలోగా తిరిగి ఐ.టి.డి.ఏ కార్యాలయంలో సమర్పించాలని చెప్పారు.
ఈ కార్య క్రమంలో పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ స్వామివారి దర్శించుకున్న మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ రెవెన్యూ సెక్రెటరీ

సింహాచలం, పెన్ పవర్, మార్చి 6 : శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారిని న్యూ ఢిల్లీ, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ రెవిన్యూ సెక్రటరీ అజయ్ సేథ్ ఐఎఎస్ శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ సహాయ కార్యనిర్వహణ అధికారి ఆనంద కుమార్ మరియు సీనియర్ సహాయకులు వి సూర్యనారాయణ శ్రీ స్వామివారి దర్శనం కల్పించి, శేష వస్త్రం, జ్ఞాపిక, ప్రసాదం అందజేశారు.

శ్రీ స్వామివారి అన్నదానానికి విరాళం

సింహాచలం, పెన్ పవర్, మార్చి 6 : శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్న ప్రసాద శాశ్వత పథకానికి నడుపూరు గ్రామం , నాగోతి సత్యనారాయణ లక్ష రూపాయలు చెక్కు రూపంలో పి ఆర్ వో ఆఫీసు నందు సీనియర్ సహాయకులు వి సూర్యనారాయణ గారికి అందజేశారు.దాతలకు శ్రీ స్వామి వారి దర్శనం కల్పించి ప్రసాదం అందజేశారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రతిభ అభినందనందనీయం

ఏయు ఉపకులపతి జి.పి. రాజశేఖర్

స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 6: కేంద్ర యువజన సర్వీసుల శాఖ మరియు క్రీడలు శాఖ ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టరేట్ భువనేశ్వర్ వారి ఆధ్వర్యంలో గత నెల 21 నుండి 27 వరకు ఎస్ఓఎ యూనివర్సిటీ భువనేశ్వర్ లో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్తా శిబిరానికి ఆంధ్ర యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం నుండి ఎనిమిది మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ఒక ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ ఏడు రోజులు శిబిరంలో అనేక కార్యక్రమాలు మరియు సంస్కృతిక కార్యక్రమాలు వ్యాసరచన మరియు రంగోలి డిబేట్ వంటి పోటీలను నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాల లో మొత్తము 11 రాష్ట్రాలు పాల్గొన్నాయి.ఇందులో మొదటి బహుమతిగా ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రూప్ డాన్స్ విభాగంలో సాధించారు. కూచిపూడి డెబిట్ పోటీలలో వై సాయి ప్రణతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ సెయింట్ జోసెఫ్స్ కాలేజ్ మొదటి బహుమతి మరియు కే లక్ష్మీ ప్రసన్న గాయత్రీ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కు రెండవ బహుమతి వ్యాసరచన పోటీలలో సాధించారు.ఈ సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి జి పి రాజశేఖర్ జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను మరియు ప్రోగ్రాం అధికారినికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాల లో పాల్గొని ఆంధ్ర యూనివర్సిటీ కి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని వాలంటీర్లను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ హరినాద్.పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విద్యార్థులకు ఆయుధాలు భద్రతా పరికరాలను గూర్చి అవగాహన

అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 6 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం – 2025 మహిళా సాధికార వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ కాలేజీల విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, అనకాపల్లి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయం ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఓపెన్ హౌస్ కు డైట్ కాలేజ్, హిమశేఖర్ డిగ్రీ కాలేజ్, ఆదినారాయణ మహిళా డిగ్రీ కాలేజ్, ఏ.ఎం.ఏ.ఎల్ డిగ్రీ కాలేజ్ విద్యార్థినిలు సందర్శించి, పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు ఇతర భద్రతా పరికరాలను గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మార్చి 8 వ తేదీన జరగబోవు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మార్చి 1వ తేది నుండి మహిళా సాధికార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ మహిళా సాధికార వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల విద్యార్థినులకు ఆటలు, చిత్రలేఖన పోటీలు, వ్యాసరచన పోటీలు, వక్తృత్వ, సాంస్కృతిక కార్యక్రమాలు పోటీలు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. విద్య ఉద్యోగ సాధనలో మహిళల అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలన్నారు. దీనిపై మహిళలు అవగాహన పెంచుకొని హక్కులు రాబట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని హక్కుల ప్రకారం అవకాశాలు రాబట్టుకోవాలని అప్పుడే మహిళల అభివృద్ధి సాధ్యమన్నారు. మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సాధించిన ప్రగతిని గురించి అవగాహన కల్పించి, మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు.
మహిళలు ధైర్యంగా ఉండాలని, మహిళలు పురుషులతో సమానమన్నారు. మహిళలు చదువుకొని, ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలని కోరారు. మహిళలు, చిన్నారులు ఎలాంటి ప్రమాదంలో చిక్కుకున్నా వెంటనే సహాయం అందించేలా హెల్ప్‌లైన్ నంబర్లు వారికి తెలియజేసి, అత్యవసర సమయాల్లో కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలని కోరారు.
మహిళల భద్రత కోసం హెల్ప్‌లైన్ నంబర్లు: చైల్డ్ హెల్ప్ లైన్: 1098, ఉమెన్ హెల్ప్ లైన్: 181, పోలీస్ హెల్ప్ లైన్: 100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్: 1930,
ఈగల్ హెల్ప్ లైన్: 1972, అనకాపల్లి జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్: 9440904229 నెంబర్లు కూడా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, మహిళా డీఎస్పీ ఈ.శ్రీనివాసులు, ఏ.ఆర్ శ్రీ పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, బాల సూర్యారావు, రామకృష్ణారావు, మన్మధరావు, వెంకటచిట్టి ఎస్సైలు వెంకన్న, సురేష్ బాబు, ఆదినారాయణ ఇతర అధికారులు సిబ్బంది, వివిధ కాలేజీ విద్యార్థులకు పాల్గొన్నారు.

వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన



సింహాచలం, పెన్ పవర్, మార్చి 6 : శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం సింహాచలంలో ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి, వేద మంత్రాలు, నాధస్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామివారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

మార్చి 8 నుండి పి4 సర్వే

ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 6: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు కలెక్టర్ సూచనల మేరకు ఈనెల 8వ తారీకు నుండి 18 వ తారీకు వరకు సచివాలయం సిబ్బంది ద్వారా పి ఫోర్ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు.పి ఫోర్ అనగా పబ్లిక్, ప్రైవేట్,పీపుల్, పార్ట్నర్ తో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని ఇందులో సుమారు 27 ప్రశ్నలు ఉంటాయని సచివాలయం సిబ్బందికి సర్వేలో 27 ప్రశ్నలకు జవాబులు తెలియజేయాలని అన్నారు. ఈ సర్వే ద్వారా కడు పేదల యొక్క ఆర్థిక సామాజిక పరిస్థితులు తెలుసుకోవటానికి ఉపయోగపడుతుందని సచివాలయం సిబ్బంది ఇంటికి వచ్చిన తర్వాత ప్రజలు వారికి సహకరించాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం



సింహాచలం, పెన్ పవర్, మార్చి 6 : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

వివేకా హత్య కేసు మరో సాక్షి మృతి



కడప, మార్చి 6, పెన్ పవర్: వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరో ప్రధాన సాక్షి చనిపోయారు. వివేకా ఇంటి వాచ్‌మెన్ రంగన్నఅనారోగ్యంతో బాధపడుతూ కడప రిమ్స్ ఆస్పత్రిలో చనిపోయారు. వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు రంగన్న ఇంటి వాచ్ మెన్ గా ఉన్నారు. ఈ కేసులో పలుమార్లు రంగన్నను సీబీఐ అధికారులు ప్రశ్నించి స్టేట్ మెంట్ నమోదు చేశారు. వివేకా ఇంటి వాచ్ మెన్ రంగన్నను మొదట ఎవరూ పట్టించుకోలేదు కానీ..సీబీఐకి ఆయన ఇచ్చిన వాంగ్మూలం మాత్రం సంచలనం సృష్టించింది. ఎర్రగంగిరెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి కలిసి వివేకను హత్య చేశారని 164 స్టేట్‌మెంట్‌లో రంగన్న చెప్పారు. ఏ 1 నింది?తుడు దస్తగిరి అప్రూవర్‌గా మారాడు. ఇదే కేసులో నిందితుడుగా ఉన్న కల్లూరు గంగాధర రెడ్డి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. శ్రీనివాసరెడ్డి మరో అనుమానితు? కూడా అనుమానాస్పదంగా చనిపోయారు. మృతదేహానికి కుట్లు వేసిన..వేయించిన వైద్యులు ఈసీ గంగిరెడ్డి, వైఎస్ అభిషేక్ రెడ్డి కూడా చనిపోయారు. ఇప్పుడు రంగన్న కూడా చనిపోవడంతో సాక్షులంతా వరుసగా చనిపోతున్నారన్న అభిప్రాయం ఏర్పడుతోంది. వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షి కావడం వల్ల ఆయనకు 1+1 భద్రత కల్పించారు. కీలక సాక్షులంతా చనిపోతున్నా..కేసుల్లో మాత్రం అడుగు ముందుకు పడటం లేదని ఆరు నెలల్లో కేసు విచారణ పూర్తి చేయాలని వైఎస్ సునీత ఇటీవల తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. సునీత దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ కేసు సీబీఐ కోర్టుకు బదిలీ అయి రెండేళ్లయినా విచారణ ప్రారంభంకాలేదని . అందువల్ల 6 నెలల్లో విచారణ పూర్తయ్యేలా ఆదేశాలివ్వాలంటూ సునీతారెడ్డి పిటిషన్లో కోరారు. ఈ కేసు విచారణ జరగకుండా నిందితులు ప్రయత్నిస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది ఎస్.గౌతం వాదనలు వినిపించారు. ప్రస్తుతం ఇంకా కోర్టు నుంచి కాగితాలు తీసుకునే దశలోనే ఉన్నారని సునీత వాదిస్తున్నారు. దాదాపు 13 లక్షల ఫైళ్లు ఉండగా అందులో 13,000లు కూడా తెరవలేదన్నారు. ఇంత ఆలస్యంగా ఉంటే కేసు విచారణ ఏళ్లు పడుతుందన్నారు. ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధుల కేసులపై ప్రత్యేక విచారణ చేపట్టేలా చూడాలంటూ సుప్రీంకోర్టు అన్ని హైకోర్టులకు ఆదేశాలు జారీ చేసింది ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్రత్యేక ధర్మాసనం ప్రజాప్రతినిధుల కేసుల పురోగతిని పర్యవేక్షిస్తోందని ఈ పిటిషన్ కూడా ప్రత్యేక ధర్మాసనం ముందుంచాలని రిజిస్ట్రీని న్యాయమూర్తి ఆదేశించారు. త్వరలో ఈ పిటిషన్ విచారణకు రానుంది. 2019 ఎన్నికలకు ముందు పులివెందులలోని తన నివాసంలోనే వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. మొదట ఆయనకు గుండెపోటు వచ్చిందని... రక్తపు వాంతులు చేసుకున్నారని ప్రచారం చేశారు. అయితే ఆయనను చాలా దారుణంగా నరికి చంపారని ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. దాంతో తర్వాత హత్యకేసుగా మారింది. ఈ వ్యవహారంలో ఇప్పటికీ విచారణ పూర్తి కాకపోవడం .. నిందితులు ఇంకా ధైర్యంగా బయట తిరుగుతూండటం రాష్ట్రంలో చర్చనీయాంశమవుతోంది.

అధికారుల మధ్య సమన్వయ లోపం..

ముందుకు సాగని పనులు

విశాఖపట్టణం, మార్చి 6, పెన్ పవర్: విశాఖపట్నంలో అంతర్జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు కోసం వైసీపీ హయంలో భూమిని కేటాయించినా వాటిని అప్పగించ పోవడం చర్చనీయాంశంగా మారింది. విశాఖలో రూ.700కోట్ల ఖరీదు చేసే భూముల్ని అంతర్జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు చేయడం కోసం వైసీపీ ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధరను చెల్లించినా భూములను వారికి అప్పగించ లేదు. ఈ క్రమంలో భూకేటాయింపుతో పాటు పలు అంశాలతో మరో ఫైల్ సిద్ధం చేసి సర్క్యులేషన్‌లో పెట్టడం చర్చనీయాంశంగా మారింది.వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో విశాఖపట్నంలో బెంగుళూరుకు చెందిన ఇంటర్నేషనల్ స్కూల్‌కు మధురవాడ ప్రాంతంలో భూ కేటాయింపులు జరిగాయి. సార్వత్రిక ఎన్నికలకు కొద్ది నెలల ముందు 2023 డిసెంబర్ 22న భూ యాజమాన్య హక్కులను బదలాయిస్తూ ఏపీ రెవిన్యూ శాఖ జీవో నంబర్ 606 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.గతంలోనే ఈ భూముల్ని విక్రయించాలని భావించినా పలు కారణాలతో ప్రభుత్వం వెనకడుగు వేసింది. అప్పటికే విశాఖలో భూములను అధికార పార్టీ నేతలు కబ్జా చేస్తున్నారనే ఆరోపణలు, ప్రభుత్వ భూముల్ని కారుచౌకగా విక్రయిస్తున్నారంటూ కోర్టు కేసులు నమోదు కావడంతో నాటి ప్రభుత్వం వెనకడుగు వేసింది. ప్రభుత్వ భూముల కేటాయింపుకు సంబంధించిన విధివిధానాలకు అనుగుణంగా భూముల కేటాయింపు వ్యవహారం సాగింది. ప్రభుత్వ భూమిని విక్రయిస్తే రాజకీయంగా ఇబ్బంది అవుతుందని భావించి పాఠశాల ఏర్పాటుకు నిర్వాహకులకు యాజమాన్య హక్కుల్ని షరతులపై బదలాయించారు.వైసీపీ ప్రభుత్వ హయంలో విశాఖపట్నంను రాజధాని చేయాలని చివరి వరకు ప్రయత్నాలు జరిగాయి. రాజధాని నిర్మాణంపై వివాదాలు తలెత్తడం, న్యాయస్థానాల్లో తలెత్తిన అభ్యంతరాలు నేపథ్యంలో రాజధాని తరలింపు సాధ్యపడలేదు. విశాఖకు అన్ని హంగులు ఉండాలనే లక్ష్యంతో బెంగుళూరుకు చెందిన ప్రముఖ విద్యా సంస్థకు భూ కేటాయింపులు చేశారు. విశాఖపట్నం నగరాన్ని రాజధాని చేయాలనే లక్ష్యంలో భాగంగా ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో భూ కేటాయింపులు జరిగాయి.విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ప్రతిపాదనల మేరకు విశాఖపట్నం రూరల్ మండలంలోని మధురవాడ గ్రామంలోని సర్వే నంబర్ 427/1లో ఉన్న 11.25 ఎకరాల భూమిని బెంగుళూరుకు చెందిన ఇంటర్నేషనల్ స్కూల్‌కు చదరపు గజం రూ.65వేల చొప్పున కేటాయించాలని ప్రతిపాదించారు. 2012లో రెవిన్యూ శాఖ భూ కేటాయింపులపై ఖరారు చేసిన విధివిధానాల ఆధారంగా కలెక్టర్ ఈ ప్రతిపాదన చేశారు. జిల్లా కలెక్టర్ ప్రతిపాదన సమర్పించే సమయానికి ఆ ప్రాంతంలో భూమి మార్కెట్ ధర ఎకరా రూ. 31.46కోట్లు ఉంది.విశాఖపట్నం జిల్లా కలెక్టర్ చేసిన ప్రతిపాదనలపై 2023 డిసెంబర్ 6న ఏపీ ల్యాండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ సమావేశంలో చర్చించారు. కలెక్టర్ ప్రతిపాదనల మేరకు మధురవాడలో ప్రభుత్వ భూముల యాజమాన్య హక్కుల బదలాయింపుకు షరతులతో కూడిన అమోదం లభించింది.ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ పేరిట విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు సదరు భూమిని కేటాయించేందుకు కమిటీ అమోదం తెలిపింది. కమిటీ అమోదం తెలిపే సమయానికి మధురవాడలో ఉన్న భూమి ఖరీదు రూ.707కోట్లు ఉంటుందని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ప్రభుత్వ భూమి కేటాయింపుకు బదులుగా విద్యాహక్కు చట్టంలో భాగంగా 25శాతం సీట్లను విద్యా హక్కు చట్టం కింద కేటాయించడంతో పాటు మరో 25శాతం స్థానికులకు కేటాయించాలని పేర్కొన్నారు. దీంతో పాటు 2012 నాటి జీవో నంబర్ 571కు అనుగుణంగా విధివిధానాలను అమలు చేయాలని పేర్కొన్నారు. ఆ తర్వాత జరిగిన ఉన్నత స్థాయి సమీక్షల్లో మధురవాడలో ఉన్న భూమిని రూ.11.25కోట్లకు ఇంటర్నేషనల్ స్కూల్‌కు ప్రభుత్వం కేటాయించింది. రూ.31.46 కోట్ల ఖరీదు చేసే ఎకరం భూమి ధరను రూ. కోటి 25లక్షలకు తగ్గించారు.దీంతో పాటు స్థానికులకు 25శాతం సీట్లు, 25శాతం విద్యా హక్కు చట్టం కోటా అమలు చేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వం స్కూల్ ఏర్పాటు కోసం కేటాయించిన భూమిని ప్రభుత్వ అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించడం, లీజుకు ఇవ్వడం, అద్దెకు ఇవ్వడం చేయకూడదని పేర్కొన్నారు. ప్రభుత్వం కేటాయించిన భూమిలో సహజమైన నీటి ప్రవాహాలు ఉంటే వాటికి నష్టం లేకుండా చూడాలని, కేవలం విద్యా సంస్థ ఏర్పాటుకే పరిమితం కావాలని స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘించినా, కేటాయింపు మేరకు భూమిని వినియోగించక పోయినా జిల్లా కలెక్టర్‌కు భూమి కేటాయింపు రద్దు చేసే అధికారం ఉంటుందని, ప్రభుత్వ భూమిలో ఉన్న రోడ్లను కొనసాగించాలని పేర్కొన్నారు. 11ఎకరాల భూమిలో ఉన్న చెరువులు, కుంటలపై యాజమాన్య హక్కులు సంక్రమించవని, వాటిపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని స్పష్టం చేశారు. భూ కేటాయింపులు జరిగినా ఆ స్థలంలో స్కూల్ ఏర్పాటు చేయలేదు.భూ కేటాయింపులు జరిగిన ఆర్నెల్లలోనే ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వం చేసిన భూ బదలాయింపులో షరతులు ఇబ్బందికరంగా ఉండటంతో సదరు భూమిని కొనుగోలు చేయాలని విద్యా సంస్థ భావించింది. దీంతో వైసీపీ ప్రభుత్వం ఇంటర్నేషనల్ స్కూల్‌కు కేటాయించిన భూముల్నివారికి అప్పగించేందుకు తాజాగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ఫైల్ ప్రస్తుతం వివిధ శాఖల మధ్య నడుస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ భూములను విక్రయించడంపై టీడీపీ పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించింది. భూముల బదలాయింపు వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్లు దాఖలవడంతో గత ప్రభుత్వం షరతులతో కూడిన యాజమాన్య హక్కుల బదలాయింపు మాత్రమే చేపట్టింది.మరోవైపు విశాఖపట్నం మధురవాడలో ఏపీ ప్రభుత్వం కేటాయించిన భూములకు ప్రభుత్వం నిర్ణయించిన ధరను ఇప్పటికే చెల్లించడంతో ఆ భూములు వారికి అప్పగించాలని మాత్రమే స్కూల్ యాజమాన్యం కోరిందని, ఆ మేరకు ఫైల్ పెట్టినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భూమి కొనుగోలు హక్కులతో పాటు ఇతర మినహాయింపులు తాము కోరలేదని ఇంటర్నేషనల్ స్కూల్ వర్గాలు తెలిపాయి. ఏపీలో అంతర్జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు కోసం 2017 నుంచి ప్రతిపాదనలు నడుస్తున్నాయని 2023లో భూ కేటాయింపు జరిగిందని తెలిపారు. మరోవైపు మధురవాడ భూముల వ్యవహారంపై రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా వివరణ కోరినా ఆయన స్పందించలేదు.

4 సీట్లకు 10 మంది...

విజయవాడ, మార్చి 6, పెన్ పవర్: ఏపీలో ఎమ్మెల్యే కోటాలో ఐదు స్థానాలకు ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఇందులో ఒక స్థానం నుంచి నాగబాబు పోటీ చేస్తారని.. ఆయనకు మంత్రి పదవి ఖాయమని జోరుగా ప్రచారం జరిగింది. గతంలో చంద్రబాబు, పవన్ ఈ విషయాన్ని అధికారికంగా కన్ఫార్మ్ చేశారు కూడా.రెండు రోజులుగా నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వట్లేదని, దాని బదులు కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇస్తారని కొందరు.. రాజ్యసభ ఎంపీగా పంపిస్తారని మరికొందరు ప్రచారం మొదలుపెట్టారు. ఇంకొందరు అయితే.. ఈసారి నాగబాబుకు ఎలాంటి అవకాశమే లేదని ఎత్తుకున్నారు. దీంతో జనసేనలో కంగారు కనిపించింది. కట్ చేస్తే ఈ ప్రచారానికి.. ఒక్క స్టేట్‌మెంట్‌తో పవన్ ఫుల్ స్టాప్ పెట్టేశారు. నాగబాబును అధికారికంగా జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారు.రెండురోజులుగా నాగబాబుపై రకరకాల కథనాలు వినిపించాయ్. నాగబాబుకు ఈసారి కూడా మొండిచేయే అనే ప్రచారం కూడా తెరమీదకు వచ్చింది. జనసేన స్టేట్‌మెంట్‌తో అన్ని రకాల ఊహాగానాలకు చెక్ పడింది. నాగబాబుకు లైన్ క్లియర్ అయింది. నిజానికి నాగబాబు గత సార్వత్రిక ఎన్నికల్లోనే అనకాపల్లి పార్లమెంటు నుంచి పోటీ చేయాలనుకున్నారు.అయితే చివరి నిమిషంలో ఆ స్థానాన్ని బీజేపీ తీసుకుంది. సీఎం రమేశ్ కు కేటాయించింది. దీంతో నాగబాబును రాజ్యసభకు పంపిస్తారని భావించారు. అయితే అదీ కుదరలేదు. నాగబాబును ఎమ్మెల్సీగా చేసి.. కేబినెట్ లోకి తీసుకుంటామని రాజ్యసభ ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ప్రకటించారు. ఇప్పుడు జరగబోయేది అదే.నాగబాబు ఎమ్మెల్సీగా ఎన్నుకున్న తర్వాత.. మంత్రివర్గంలో ఆయనకు చోటు కల్పించబోతున్నారని తెలుస్తోంది. ఐతే ఆయనకు ఏ శాఖ కేటాయిస్తారనేది హాట్‌టాపిక్ అవుతోంది. ఉగాది పండుగలోపు నాగబాబు.. కేబినెట్‌లోకి అడుగు పెడతారంటూ ప్రచారం జరుగుతోంది.ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, యనమల రామకృష్ణుడు పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. దీంతో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 10 వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం ఉంది.అసెంబ్లీలో ప్రస్తుతం ఉన్న బలాబలాలను చూస్తే.. ఐదు స్థానాలు కూటమి పార్టీలు గెలుచుకోవడం ఖాయం. జనసేనకు ఒక స్థానం కేటాయించగా.. మిగిలిన నాలుగు స్థానాల్లో ఎవరు అనేది కూడా ఇప్పుడు హాట్‌టాపిక్ అవుతోంది. కూటమి పార్టీల్లో ఎమ్మెల్సీ సీట్లను ఆశిస్తున్న వాళ్ల సంఖ్య భారీగానే కనిపిస్తోంది. దీంతో ఈ స్థానాల్లో ఎవరికి అవకాశం దక్కబోతోంది. టీడీపీ ఖాతాలోనే నాలుగు చేరతాయా లేదంటే.. బీజేపీ ట్విస్ట్ ఇస్తుందా అనే ప్రచారం కూడా నడుస్తోంది.పిఠాపురంలో పవన్‌కు సీటు త్యాగం చేసిన వర్మ, మైలవరంలో వసంత కృష్ణప్రసాద్ కోసం పక్కకు జరిగిన దేవినేనితో పాటు.. రాయలసీమ నుంచి కీలక నేతలు.. సిట్టింగ్ ఎమ్మెల్సీలు కూడా ఈసారి రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. 4 సీట్లకు టీడీపీలో 10 రెట్ల పోటీ కనిపిస్తుందనే టాక్ వినిపిస్తోంది. ఇలాంటి టైమ్‌లో ఆ నాలుగు స్థానాల్లో.. ఒకటి బీజేపీ కూడా ఆశిస్తుందనే ప్రచారం జరుగుతోంది.గతంలో రాజ్యసభ ఎంపీల వ్యవహారంలో.. రెండు టీడీపీ ఖాతాలో చేరగా.. ఒకటి బీజేపీ తీసుకుంది. ఐతే ఇప్పుడు ఎమ్మెల్సీ స్థానాల విషయంలోనూ కమలం పార్టీ పట్టు పడుతోంది నిజమే అయితే.. టీడీపీకి మిగిలేవి మూడు స్థానాలు మాత్రమే. దీంతో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ వ్యవహారం ఏపీ రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారి తీసే అవకాశాలు ఉన్నాయ్.కోటా ఎమ్మెల్సీ సీట్ల వ్యవహారం ఇంట్రస్టింగ్‌గా మారిన వేళ.. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. కేంద్రం పెద్దలతో ఎమ్మెల్సీ స్థానాల వ్యవహారం చర్చకు వచ్చే చాన్స్ ఉందా.. అదే జరిగితే టీడీపీలో ఆశలు పెట్టుకున్న వాళ్ల పరిస్థితి ఏంటన్నది హాట్‌టాపిక్ అవుతోంది.

రేషన్ షాపుల్లో బియ్యం, పంచదార

కడప, మార్చి 6, పెన్ పవర్: రాష్ట్రంలో రేషన్‌కార్డు దారులకు కందిపప్పు పంపిణీ చేయడంలేదు. కేవలం బియ్యం, పంచదారతోనే సరిపెడుతున్నారని రేషన్ కార్డుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల కందిపప్పు పంపిణీలో కోత విధిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గత మూడు, నాలుగు నెలల నుండి ఇదే తీరు ఉందంటున్నారు. కందిపప్పు ఇచ్చినా అరకొరగానే కొంత మందికే అందుతుందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ రేషన్ కార్డులకు ప్రతినెలా రేషన్ సరుకులు అందిస్తున్నారు. బియ్యం, పంచదార, కందిపప్పు పంపిణీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆచరణలో మాత్రం పంపిణీ జరగటం లేదు. ఈనెల కూడా బియ్యం, పంచదార మాత్రమే పంపిణీ చేస్తున్నారు. కందిపప్పు లేదని, అడగొద్దని రేషన్ డీలర్లు చెబుతున్నారు.గత మూడు, నెలల నుంచి ఇదే తంతు, ఈనెల కూడా కందిపప్పు పంపిణీ లేదని రేషన్ కార్డుదారులు అసంతృప్తితో ఉన్నారు. కందిపప్పు ఇస్తారేమోనని ప్రతి నెలా ఎదురు చూస్తున్నామని అంటున్నారు. ప్రభుత్వం బియ్యం, పంచదార, కందిపప్పు ఇస్తామని చెప్పినప్పటికీ, కేవలం బియ్యం, పంచదారే అందుతుందని వినియోగదారులు అంటున్నారు. కందిపప్పు తీసుకుని కొన్ని నెలలు అవుతోందని, ప్రతినెలా అడిగినప్పుడు కందిపప్పు లేదని సమాధానం వస్తోందని వినియోగదారులు చెబుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి బియ్యం, పంచదార మాత్రమే తమకు వచ్చిందని, వాటినే రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్నామని సివిల్ సప్లై అధికారులు చెబుతున్నారు.రేషన్ కార్డు దారులకు కందిపప్పును రూ.67కు అందించేవారు. బహిరంగ మార్కెట్లో కేజీ కందిపప్పు ధర రూ.167 నుంచి రూ.180 వరకు ఉంటుంది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేసుకోలేకపోతున్నారు.

కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు

ఏపీలో 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో 90 లక్షల కార్డులు జాతీయ ఆహార భద్రత చట్టం కింద కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 17,941 అంత్యోదయ అన్న యోజన కార్డుదారులు, మరో 1,36,420 పీహెచ్‌హెచ్ కార్డుదారులు గత ఆరు నెలలుగా రేషన్ తీసుకోవడం లేదు. ఈ కార్డులను తొలగిస్తే రూ.90 కోట్ల వరకు ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా దాదాపు 1.60 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేసే వెసులుబాటు ఉంటుందని నిర్ణయించారు.ఇప్పటికే రాష్ట్రంలో 3.30 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో కొత్త రేషన్ కార్డుల కోసం 30,611 దరఖాస్తులు, కార్డుల స్ప్లిట్ (విభజన) కోసం 46,918 దరఖాస్తులు, కుటుంబ సభ్యుల యాడింగ్ (కార్డులో చేర్చడం) కోసం 2,13,007 దరఖాస్తులు, తొలగింపు కోసం 36,588 దరఖాస్తులు, అడ్రస్ మార్పు కోసం 8,263 దరఖాస్తులు, సరెండర్ కోసం 685 దరఖాస్తులు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.

కలిసి పని చేశారు...

ఊహించనంత మెజార్టీలు సాధించారు

విజయవాడ, మార్చి 6,పెన్ పవర్: ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమికి ఎదురనేది కనిపించడం లేదు. రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన టీడీపీ అభ్యర్థులు ఊహించనంత మెజార్టీ సాధించారు. ఎవరూ కనీస పోటీ ఇవ్వలేకపోయారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా టీడీపీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. పీడీఎఫ్ అభ్యర్థి వీర రాఘవులుపై రాజశేఖరం పేరాబత్తుల గెలుపొందారు. మొత్తంగా 77,461 ఓట్ల మెజారిటీ తో ఘనవిజయం సాధించారు. తొలి ప్రాధాన్యత ఓట్లలోనే ఆయన విజయం సాధించారు. ఏడు రౌండ్‌లు పూర్తయ్యేసరికి మొత్తంగా 1,12,331 ఓట్లను పేరాబత్తుల రాజశేఖరం సాధించారు. తన ప్రత్యర్థి దిడ్ల వీర రాఘవులుకు 41,268 ఓట్లు పోలయ్యాయి. దీంతో కూటమి అభ్యర్థి 71,063 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఏడు రౌండ్లు పూర్తయ్యే సరికి 1,96,000 ఓట్ల కౌంటింగ్ పూర్తయింది. వాటిలో చెల్లిన ఓట్లు 1,78,422 ఉన్నాయి. చెల్లనివి 17,578 ఓట్లున్నాయి. దాదాపు 22,000 ఓట్లు లెక్కించాల్సి ఉంది. అయినప్పటికీ విజయానికి కావాల్సిన 51 శాతం లభించడంతో విజేతగా ప్రకటించారు. కృష్ణా-గుంటూరు, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజా భారీ మెజారిటీతో విజయం సాధించారు. ప్రత్యర్థి లక్ష్మణరావుపై 82, 319 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మొత్తం పోలైన ఓట్లు 2 లక్షల 41 వేలు 544... చెల్లని ఓట్లు 26, 676.. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు 1,45, 057 ఓట్లు రాగా.. ప్రత్యర్థి పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావుకు 62,737 ఓట్లు వచ్చాయి. 82,319 ఓట్ల మెజారిటీతో ఆలపాటి రాజా విజయం సాధించారు. వైసీపీ బరిలో నిలబడలేదు కానీ టీడీపీ అభ్యర్థుల్ని ఓడించడానికి ఇతరులకు మద్దతిచ్చింది. బహిరంగంగా పిలుపునివ్వకపోయినా ఆ పార్టీ క్యాడర్ లక్ష్మణరావు, వీర రాఘవుల కోసం పని చేశారని రాజకీయవర్గాలు చెబుతున్నారు. కూటమి తిరుగులేని విజయం సాధించడం వెనుక.. కలసి ఉంటే కలదు విజయం అన్న కాన్సెప్ట్ ఉందని అంటున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి చీలిపోయింది. రఘువర్మకు టీడీపీ, జనసేన సపోర్టు చేశాయి. కానీ బీజేపీ మాత్రం గాదె శ్రీనివాసులనాయుడుకు సపోర్టు చేసింది. ఇక్కడ బీజేపీ మద్దతుతో పీఆర్టీయూ అభ్యర్థి గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిగా పోటీ చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు తిరుగులేని విజయాన్ని సాధించాయి. ఏ నియోజకవర్గంలో అయినా మినిమం యాభై వేలు అన్నట్లుగా మెజార్టీలు సాధించారు. ఇప్పుడు హోరాహరీగా సాగుతాయని అనుకున్న ఎన్నికల్లోనూ.. ఏకపక్ష విజయాలు లభించడంతో ఇక కూటమి పార్టీలు అలాగే ఉంటే.. ఇతర పార్టీలకు స్పేస్ ఉండదన్న అభిప్రాయం వినిపిస్తోంది. వైసీపీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం మంచిదయిందని లేకపోతే.. అత్యల్పంగా వచ్చే ఓట్లతో మరింత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్గొనేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఉద్యోగులకు మరో బంపర్ ఆఫర్

గుంటూరు, మార్చి 6, పెన్ పవర్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి అనేక హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే. మహిళల, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు ఇలా అన్ని వర్గాల వారికి చంద్రబాబు హామీలు ప్రకటించారు. ఇక టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఉద్యోగుల సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీ వైద్య ఆరోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వైద్యారోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అదనంగా 5 క్యాజువల్ లీవులు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు త్వరలోనే అధికారిక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం.మరోవైపు వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇప్పటివరకు పరిమిత క్యాజువల్ లీవ్స్ మాత్రమే అందుబాటులో ఉండేవి. దీంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ నేపథ్యంలో తమకు క్యాజువల్ లీవ్స్ పెంచాలంటూ వైద్యారోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల విజ్ఞప్తిని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. అదనంగా వారికి ఐదు క్యాజువల్ సెలవులు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిసింది.ఇక ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పరిమిత సంఖ్యలో క్యాజువల్ లీవ్స్ ఉండటంతో ఇంతకాలం అనేక ఇబ్బందులు పడ్డామని.. ఇప్పుడు అదనంగా ఐదు రోజులు క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలనే నిర్ణయంతో తమకు ఎంతో ఉపశమనం కలుగుతుందంటున్నారు. ఈ నిర్ణయం ఉద్యోగుల వృత్తి నిబద్ధతను పెంచుతుందంటున్నారు. ఈ కొత్త పాలసీ గురించి ప్రభుత్వం వీలైనంత త్వరగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నారు. ఈ నిర్ణయం ద్వారా అనేక మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందని, వారి పనితీరు మెరుగుపడుతుందని అభిప్రాయపడుతున్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

అంత మాట అనేశావు ఏంటి బాస్.. టీమిండియా

ఫ్యాన్స్‌ను నిరాశ పరిచిన మిల్లర్

హైదరాబాద్ పెన్ పవర్: సౌతాఫ్రికా విధ్వంసకర బ్యాటర్ డేవిడ్ మిల్లర్ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్ ఫైనల్లో మెరుపు సెంచరీతో దుమ్ములేపాడు. లాహోర్ వేదికగా బుధవారం (మార్చి 5) న్యూజిలాండ్ తో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్ లో 67 బంతుల్లోనే సెంచరీ చేసి ఈ టోర్నమెంట్ లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేశాడు. మిల్లర్ కు మరొక బ్యాటర్ సహకరించి ఉంటే ఫలితం వేరుగా ఉండేది. ఒక్కడే చివరి వరకు పోరాడినా ఫలితం లేకుండా పోయింది. ఈ మ్యాచ్ ఓటమితో సౌతాఫ్రికా ఎప్పటిలాగే తీవ్ర నిరాశలో కనిపించింది. సెమీ ఫైనల్లో మరోసారి ఓడిపోయి టైటిల్ ఆశలు చేజార్చుకుంది. మ్యాచ్ తర్వాత మాట్లాడిన మిల్లర్ భారత క్రికెట్ ప్రేమికులను నిరాశపరిచాడు. నిజం చెప్పాలంటే ఫైనల్లో నేను న్యూజిలాండ్ జట్టుకు సపోర్ట్ చేస్తానని చెప్పాడు. మిల్లర్ స్టేట్ మెంట్ తో ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ షాక్ లోకి వెళ్లారు. సౌతాఫ్రికాకు ఐసీసీ టైటిల్స్ రావాలని ఇండియా ఫ్యాన్స్ ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. 2024 టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో ఓడిపోయినప్పుడు కూడా సఫారీలపై సింపతీ చూపించారు. కానీ మిల్లర్ మాత్రం ఛాంపియన్స్ ట్రోఫీలో కివీస్ కు సపోర్ట్ చేస్తానని బహిరంగంగానే తెలిపాడు. నెటిజన్స్ మిల్లర్ మాటలకు ఆశ్చర్యపోతూ ఏంటో బ్రో అంత మాటన్నావు. అని కామెంట్ చేస్తున్నారు.

ఛాంపియన్స్ ట్రోఫీలో సౌతాఫ్రికా ఐదు పాయింట్లతో గ్రూప్ బి టాపర్ గా సెమీస్ లోకి అడుగుపెట్టింది. లీగ్ దశలో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ పై విజయం సాధించింది. ఆస్ట్రేలియాపై జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. సెమీ ఫైనల్లో సౌతాఫ్రికా 50 పరుగుల తేడాతో న్యూజిలాండ్ పై ఓడిపోయింది. మంగళవారం (మార్చి 4) జరిగిన తొలి సెమీ ఫైనల్లో భారత్ 4 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించింది. ఈ రెండు జట్లు దుబాయ్ వేదికగా ఆదివారం (మార్చి 9) జరగబోయే ఫైనల్లో ఇండియా, న్యూజిలాండ్ జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి.

25 పరుగులు జట్టుకు సరిపోతాయా..? రోహిత్, గంభీర్‌లపై గవాస్కర్ ఫైర్

హైదరాబాద్ పెన్ పవర్: ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా అద్భుతంగా ఆడుతుంది. వరుస విజయాలతో ఫైనల్ కు దూసుకెళ్లింది. దుబాయ్ వేదికగా ఆదివారం (మార్చి 9) జరగబోయే ఫైనల్లో న్యూజిలాండ్ తో టైటిల్ కోసం తలపడుతుంది. జట్టులో ఆటగాళ్లందరూ సూపర్ ఫామ్ లో ఉన్నారు. గిల్, కోహ్లీ, రాహుల్, పాండ్య బ్యాటింగ్ లో అదరగొట్టేస్తున్నారు. స్పిన్నర్లతో పాటు ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ అంచానాలను అందుకుంటున్నారు. రోహిత్ శర్మ సూపర్ కెప్టెన్సీతో జట్టును విజయవంతంగా తీసుకెళ్తున్నాడు.

ఇంతవరకు బాగానే ఉన్నా రోహిత్ శర్మ బ్యాటింగ్ ఫామ్ భారత జట్టును కలవరపెడుతుంది. పవర్ ప్లే లో మంచి ఆరంభాలు ఇస్తున్నా వాటిని భారీ స్కోర్లుగా మలచలేకపోతున్నాడు. రెండు, మూడు బౌండరీలు కొట్టి 30 పరుగుల లోపే ఔటవుతున్నాడు. ఇప్పటివరకు హిట్ మ్యాన్ బ్యాట్ నుంచి ఒక్క హాఫ్ సెంచరీ కూడా రాకపోవడం ఆందోళన కలిగిస్తుంది. రోహిత్ పేలవ ఫామ్ పై టీమిండియా మాజీ దిగ్గజ బ్యాటర్ సునీల్ గవాస్కర్ ప్రశ్నించాడు. టీమిండియా కెప్టెన్ తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పై ఫైరయ్యాడు. ఇటీవలే రోహిత్ బ్యాటింగ్ లో విఫలమైనా గంభీర్ అతన్ని సమర్థిస్తూ వస్తున్నాడు. పవర్ ప్లే లో రోహిత్ కొట్టే బౌండరీలు.. అతని స్ట్రైక్ రేట్ జట్టుపై ఎంతో ప్రభావాన్ని చూపిస్తుంది. అని వెనకేసుకొచ్చాడు. ఈ మాటలపై తాజాగా సునీల్ గవాస్కర్ స్పందించారు. గవాస్కర మాట్లాడుతూ.. “రోహిత్ శర్మ 25 ఓవర్లు బ్యాటింగ్ చేయగలిగితే ఇండియా 180-200 పరుగులు చేస్తుంది. అప్పటికీ టీమిండియా రెండు వికెట్లు మాత్రమే కోల్పోతే ఈజీగా 350 కి పైగా పరుగుల మార్క్ ను చేరుకుంటుంది. 25 ఓవర్లు బ్యాటింగ్ చేస్తే మ్యాచ్ ను ప్రత్యర్థి నుంచి లాగేసుకుంటాడు. పవర్ ప్లే లో 7 లేదా 8 ఓవర్లు బ్యాటింగ్ చేసి 25 నుంచి 30 పరుగులు చేస్తే జట్టుకు పెద్దగా ప్రయోజనం ఉండదు. 25ఓవర్ల పాటు రోహిత్ బ్యాటింగ్ చేయగలిగితే జట్టు విజయంపై ఎంతగానో ప్రభావం చూపుతుంది”. అని గవాస్కర్ అన్నారు.

ఇంగ్లాండ్ యువ క్రికెటర్ ఔట్.. సఫారీ ఆల్ రౌండర్‌ను పట్టేసిన సన్ రైజర్స్

హైదరాబాద్ పెన్ పవర్: ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు సన్ రైజర్స్ హైదరాబాద్ కు బిగ్ షాక్ తగిలింది. గాయం కారణంగా ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ బ్రైడాన్ కార్స్ 2025 ఐపీఎల్ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. కార్స్ ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతూ గాయపడ్డాడు. శనివారం(ఫిబ్రవరి 22) లాహోర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ బి ప్రారంభ మ్యాచ్‌లో కాలి గాయం అతన్ని ఇబ్బంది పెట్టింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ మొత్తానికి దూరమయ్యాడు. గాయం తీవ్రత ఎక్కువ కావడంతో ఈ ఇంగ్లీష్ ఆల్ రౌండర్ ఐపీఎల్ కు కూడా అందుబాటులో ఉండడం లేదు. బ్రైడాన్ కార్స్ ఐపీఎల్ సీజన్ మొత్తానికి దూరం కావడంతో అతని స్థానంలో సన్ రైజర్స్ గురువారం (మార్చి 7) రీప్లేస్ మెంట్ ను ప్రకటించింది. కార్స్ స్థానంలో సౌతాఫ్రికా ఆల్ రౌండర్ వియాన్ ముల్డర్‌ను సన్ రైజర్స్ తమ జట్టులోకి తీసుకోనున్నట్టు ఐపీఎల్ తమ ఎక్స్ ద్వారా అధికారికంగా ప్రకటించింది. ముల్డర్ రూ.75 లక్షల కనీస ధరతో హైదరాబాద్ జట్టులో చేరనున్నాడు. సౌతాఫ్రికా తరపున ఈ 27 ఏళ్ళ ఆల్ రౌండర్ 11 టీ20, 18 టెస్టులు, 25 వన్డేలు ఆడాడు. ఇటీవలే సౌతాఫ్రికా లీగ్ లో అద్భుతంగా రాణించాడు. ముల్డర్ రాకతో సన్ రైజర్స్ పటిష్టంగా తయారైంది. ఈ సఫారీ ఆల్ రౌండర్ కు ఇదే తొలి ఐపీఎల్ సీజన్ కావడం విశేషం.

ఐపీఎల్ సీజన్ కోసం సన్ రైజర్స్ ప్రాక్టీస్ మొదలుపెట్టింది. ఆదివారం (మార్చి 2) ఉప్పల్ స్టేడియానికి చేరుకున్న సన్ రైజర్స్ ఆటగాళ్లు వార్మప్, ప్రాక్టీస్ చేస్తూ కనిపించారు. సన్ రైజర్స్ ఆటగాళ్లు ప్రాక్టీస్ చేస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 2025 ఐపీఎల్ సీజన్ లో సన్ రైజర్స్ జట్టును పాట్ కమ్మిన్స్ నడిపించనున్నాడు. నితీష్ కుమార్ రెడ్డి, క్లాసన్, ఇషాన్ కిషాన్, మహమ్మద్ షమీ, ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మలతో హైదరాబాద్ జట్టు బలంగా కనిపిస్తుంది. సన్ రైజర్స్ కంటే ముందే చెన్నై సూపర్ కింగ్స్ తమ ప్రాక్టీస్ ప్రారంభించిన సంగతి తెలిసిందే.

ఎల్లో చీరలో ‘మొదటి సినిమా’ హీరోయిన్

ప్రగ్యా జైస్వాల్ డ్రెస్ మీరు ఆమె శైలిని దొంగిలించాలని కోరుకునేలా చేస్తుంది

2005 సంవత్సరంలో నవదీప్ హీరోగా నటించిన ‘మొదటి సినిమా’ తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ పూనమ్ బజ్వా. తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. మొదటి సినిమా నిరాశ పరిచిన కూడా వరుసగా ఆఫర్లు వచ్చాయి. అయితే ఈ అమ్మడు వచ్చిన ప్రతి ఆఫర్ ను కమిట్ అవ్వడం వల్ల వరుసగా డిజాస్టర్స్ పడ్డాయి. దాంతో మెల్ల మెల్లగా ఈ అమ్మడి కెరీర్ లో డౌన్ ఫాల్ స్టార్ట్ అయ్యింది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడు టాలీవుడ్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. టాలీవుడ్ లో ఆఫర్లు తగ్గిన వెంటనే కన్నడం, తమిళం మరియు మలయాళం సినిమాల వైపు చూసింది. అదృష్టం కొద్ది టాలీవుడ్ లో దక్కని హిట్స్ మరియు కమర్షియల్ పాత్రలు ఇతర భాషల్లో దక్కాయి. దాంతో వరుసగా అక్కడ సినిమాలు చేసింది. అప్పుడప్పుడు తెలుగు లో కూడా మెరిసింది కానీ ఎప్పటి మాదిరిగానే టాలీవుడ్ ప్రేక్షకులు ఈమె ను తిరస్కరిస్తూ వచ్చారు. సోషల్ మీడియాలో పూనమ్ బజ్వా అందమైన ఫోటోలు షేర్ చేయడం ద్వారా రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. తాజాగా మరోసారి అందమైన ఫోటోలతో వార్తల్లో నిలిచింది.

ఈసారి ఎల్లో చీర కట్టు తో నడుము అందం చూపిస్తూ, చీరలో ఇంతకు మించి అందంగా ఎవరు ఉండరేమో అన్నంత అందంగా పూనమ్ బజ్వా కనిపిస్తోంది. ఆకట్టుకునే అందం తన సొంతం అంటూ ఈ ఫోటోలతో చెప్పకనే చెబుతోంది. అందమైన ఈ అమ్మడి అందానికి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. తెలుగు లో ఇంతటి అందానికి దక్కాల్సిన ఆఫర్లు దక్కలేదు అంటూ కొందరు తెలుగు నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటే కొందరు మాత్రం తెలుగు లో కంటే ఇతర భాషల్లో ఈమె ఎక్కువ ఆఫర్లు తెచ్చుకోవడం సంతోషం అన్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు. పంజాబీ ముద్దుగుమ్మ అయిన పూనమ్ బజ్వా 2005 లో మిస్ పూణే కిరీటాన్ని సొంతం చేసుకుంది. మోడలింగ్ చేస్తున్న సమయంలో హైదరాబాద్ కి ఒక ర్యాంప్ షో కోసం వచ్చిన సమయంలో మొదటి సినిమా ఛాన్స్ దక్కిందట. 12వ తరగతి చదువుతున్న సమయంలోనే పూనమ్ బజ్వా కి హీరోయిన్ గా ఛాన్స్ వచ్చిందట. కాలేజ్ కి ఐదు నెలల సమయం ఉండటంతో ఆ గ్యాప్ లో సినిమాను అంగీకరించి పూర్తి చేసిందట. సినిమాల్లో నటిస్తూ కూడా పుణెలోని సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీలో ఇంగ్లిష్ లిటరేచర్ లో డిగ్రీని పూర్తి చేసింది. ప్రస్తుతం నటనపై పూర్తి దృష్టి పెట్టింది.

తాజా స్నాప్‌లలో వాణి కపూర్ సొగసైన గ్రేస్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com